



# విజయభాను






విశాఖపట్నం, ఆదివారం 21-01-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 128 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నా వ్యాఖ్యల్ని
# వక్రీకరించడం తగదు

**రాష్ట్ర హామీల విషయంలో స్పష్టత వచ్చింది .. భూకేటాయింపులపై విస్తృత సమీక్ష**

**తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు**



అమరావతి: రాష్ట్ర విభజన హామీలపై కోర్టుకు వెళ్తానని తాను ఇటీవల కలెక్టర్ల సదస్సులో చేసిన వ్యాఖ్యల్ని వక్రీకరించడం తగదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. శనివారం అమరావతిలో తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల దిల్లీ పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని కలిశాక రాష్ట్ర హామీల విషయంలో స్పష్టత వచ్చిందని తెలిపారు. హామీల సాధన కోసం కోర్టును ఆశ్రయించాలనుకోవడం తమకు ఉన్న హక్కు అని సీఎం నేతలతో అన్నారు. హక్కులపై కోర్టుకు వెళ్లడం భాజపాపై పోరాటంగా కొందరు చిత్రీకరించడం మంచిది కాదన్నారు. ప్రధానిని కలిసిన తర్వాత పరిస్థితులు తమకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యలు పరిష్కార మయ్యే వాతావరణం ప్రధానితో భేటీ అనంతరం తనకు కలిగిందన్నారు. కోర్టుకు వెళ్తామని చేసిన వ్యాఖ్యలను భాజపాకు వ్యతిరేకంగా భావించరాద న్నారు. కేంద్ర ప్రభుత్వం తమకు న్యాయం చేయకుంటే చివరి అస్త్రంగా కోర్టును ఆశ్రయిస్తామని మాత్రమే తాను చెప్పినట్టు ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. ఇటీవల ఇండియా టుడే సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను సీఎం మరోసారి ప్రస్తావించారు. హైదరాబాద్‌ను ధ్వంసం చేశామనే రీతిలో కేసీఆర్ మాట్లాడటం సరికాదన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామనే విషయం ప్రతిఒక్కరికీ తెలుసునని సీఎం తమ పార్టీ నేతల వద్ద అన్నారు.

### ఏపీ మంత్రివర్గ సమావేశం ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన తరువాయి 2లో


# టీచర్లా.. పారిశ్రామికవేత్తలా!?

- మహిళా సమాఖ్య సదస్సులో మహిళలకు తీవ్ర అవమానాలు
- మహిళా పారిశ్రామిక సదస్సు ఓ బూటకం
- టీడీపీ హయాంలో మహిళా సాధికారతకు చుక్కెదురు
- సదస్సుల వల్ల సాధించిన పురోగతి ఏమిటి?
- వైకాపా నార్త్ సమన్వయకర్త చంద్రమౌళి




విశాఖపట్నం: ఉదయం లేచింది మొదలు టీడీపీ ప్రభుత్వంలో మహిళా సాధికారత.. మహిళలకే పెద్దపీట.. అంటూ గొప్పలు చెప్పుకునే సీఎం చంద్రబాబు నాయుడు మహిళల పట్ల చిత్తశుద్ధి లేకుండా మహిళలను అగౌరవ పరుస్తూ మహిళా సాధికారతకు తూట్లుపొడుస్తున్నారని, ఇటీవల విశాఖ మహా నగర వేదికగా జరిగిన అంతర్జాతీయ మహిళా పారిశ్రామికవేత్తల సదస్సు ఒక బూటకమని, ఈ సదస్సులో పాల్గొన్న వారంతా స్థానిక మహిళలు, ప్రభుత్వ ఉపాధ్యాయులేనని విశాఖ నగర ఉత్తర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త సనపల చంద్రమౌళి ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. మహిళా పారిశ్రామికవేత్తల సదస్సులో జరిగిన లోటుపాట్లపై వైకాపా పార్టీ కార్యాలయంలో శనివారం చంద్రమౌళి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చంద్రమౌళి మాట్లాడుతూ నగరంలోని నక్షత్రాల హోటల్‌లో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన మహిళా పారిశ్రామికవేత్తల సదస్సులో అంతర్జాతీయంగా ఎన్ని దేశాలకు చెందిన మహిళా పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారో ప్రభుత్వ పెద్దలు తెలియజేయాలన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ప్రారంభోత్సవం రోజు మినహా రెండు రోజులు కూడా అంతర్జాతీయ స్థాయిలో మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొనక పోవడంతో చేసేది లేక స్థానికంగా ఉన్న క్వీన్ మేరీ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయినులను పారిశ్రామికవేత్తలుగా చిత్రీకరించి తరువాయి 2లో

### బడ్జెట్ పత్రాల ముద్రణ ముందు జరిగే
# హల్వా వేడుక ప్రారంభం



దిల్లీ: 2017-18 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌కు పత్రాల ప్రింటింగ్ శనివారం నుంచి ప్రారంభమైంది. బడ్జెట్ పత్రాల ముద్రణ ముందు జరిగే హల్వా వేడుక శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యాలయంలోని నార్త్ బ్లాక్‌లో నిర్వహించారు. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ సమక్షంలో ఈ వేడుకను ఏర్పాటు చేశారు. ఏటా బడ్జెట్ తరువాయి 2లో

# కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతం

## గవర్నర్ నరసింహన్



భూపాలపల్లి : ఉత్తర తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు పనులను గవర్నర్ నరసింహన్ పరిశీలిస్తున్నారు. పెద్దపల్లిలోని సుందిళ్ల బ్యారేజీ పనులను గవర్నర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతమైన ప్రాజెక్టు అని కొనియాడారు. సమయం ప్రకారం పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్న గవర్నర్.. అనుకున్న సమయానికి పనులు పూర్తవుతాయని చెప్పారు. కాళేశ్వరం పనుల పట్ల గవర్నర్ సంతోషం వ్యక్తం తరువాయి 2లో

# మద్యం పాలసీ విధానం అవినీతిమయం



విశాఖ సిటీః భూమిపై స్థలం లేకుంటే సముద్రంలో కూడా మద్యం దుకాణం పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం విధానం ఉందని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. విశాఖలో తహసీల్దార్, ఆర్ అండ్ బీ ఈఎన్‌సీపై ఏసీబీ సోదాలు జరిపించానని, వందల కోట్ల అవినీతి సొమ్మును జప్తు చేయించానని చెప్పారు. రాష్ట్రంలో రైతులకు పగటి పూటే 10 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో 10లక్షల ఐటీ ఉద్యోగాలు ఇస్తామని తరువాయి 2లో

# కలెక్టర్ అమ్రపాలి
# కారు జప్తునకు ఆదేశం




వరంగల్: వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి వాహనం జప్తునకు వరంగల్ జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. హన్మకొండలోని కిషన్‌పురలో ఉంటున్న కృష్ణారెడ్డి అనే వ్యక్తికి చెందిన భవనాన్ని ఐసీడీఎస్ కార్యాలయం కోసం ప్రభుత్వం అద్దెకు తీసుకుంది. అయితే 2014 నాటికి 3,30,958 అద్దె చెల్లించాల్సి ఉండగా.. ఆ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించలేదు.

ఐసీడీఎస్‌లో పెండింగ్ బిల్లులపై భవన యాజమాని జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఇప్పటి వరకు వడ్డీ సహా రూ.6లక్షలు బకాయి పడగా నయా పైసా కూడా చెల్లించలేదని భవన యజమాని కృష్ణ కోర్టుకు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ కారును జప్తు చేయాలని వరంగల్ రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. కలెక్టర్ వాహనం జప్తు చేసేందుకు న్యాయవాదులతో కలిసి సిబ్బంది కలెక్టరేట్‌కు వచ్చారు. డబ్బులు చెల్లించేందుకు వారం గడువు కావాలని ఆమె కోరడంతో సిబ్బంది వెనుదిరిగినట్టు సమాచారం.

## అగ్రిగోల్డ్ బాధితులకు
# వడ్డీతో సహా చెల్లించాలి

**బాధితులకు అన్నివిధాలా అండగా ఉంటాం: బొత్స**



అమరావతి: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాజీ మంత్రి, వైఎస్ఆర్ సీపీ కేంద్ర కమిటీ సభ్యుడు బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అగ్రిగోల్డ్ అప్పుల కంటే ఆస్తులే ఎక్కువ ఉన్నాయని చెబుతున్నా, బాధితులకు ఇప్పటి వరకూ పరిహారం ఇవ్వలేదని అన్నారు. అసెంబ్లీలో సైతం ఈ విషయాన్ని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారని బొత్స ఈ సందర్భంగా గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ ఆదేశాలతో నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల బాసట సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ సందరర్భంగా బొత్స సత్య నారాయణ మాట్లాడుతూ... అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ సమావేశం ప్రభుత్వ నిర్లక్ష్యం, ఏజెంట్లు, డిపాజిట్‌దారుల ఆత్మ హత్యలు తదితర అంశాలపై ఆల్ ఇండియా తరువాయి 2లో




జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన

# రెవెన్యూ అధికారులు, సిబ్బంది

**- జన్మభూమి-మా వూరు కార్యక్రమంలో జిల్లా ద్వితీయస్థానంలో నిలవడం అందరికీ కృషి అన్న కలెక్టర్**

**- రెవెన్యూ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా రెవెన్యూ అధికారి**



విశాఖపట్నం: ఐదవ విడత జన్మభూమి-మా వూరు కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రంలో విశాఖ జిల్లా ద్వితీయ స్థానంలో నిలవడం అనేది జిల్లా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కృషి వల్లే సాధ్యమైందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. వీరందరికి పేరు పేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలను ప్రధమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను, జాయింట్ కలెక్టర్ జి.సృజనాను రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది శాలువా, పూలగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఐదవ విడత జన్మభూమి-మా వూరు కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రంలో విశాఖజిల్లా ద్వితీయ స్థానంలో నిలిపినందుకు అభినందించారు.

జిల్లా రెవిన్యూ ఉద్యోగుల అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర రెవెన్యూ డైరీని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలు, జిఓలు ఈ డైరీలో పొందుపర్చడం వల్ల జిల్లా కలెక్టర్ నుండి గ్రామస్థాయి రెవెన్యూ సిబ్బంది వరకూ ఇది ఎంతో ఉపయుక్తంగా వుంటున్నదని అభినందించారు.



జిల్లా రెవెన్యూ అధికారి సి.చంద్రశేఖర్‌రెడ్డి రెవెన్యూ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

జాయింట్ కలెక్టర్-2 ఎ.శిరి, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చంద్రన్న బీమాతో పేద కుటుంబాలకు భరోసా

బీమా సొమ్మును అందజేసిన వార్డు అధ్యక్షుడు గోడి నర్సింహాచారి



విశాఖపట్నం: చంద్రన్న బీమాతో పేద కుటుంబాలకు కొండంత భరోసా అందుతుందని టీడీపీ 24వవార్డు అధ్యక్షులు, బంగారం వర్తకులు రాష్ట్ర నాయకులు గోడి నర్సింహాచారి అన్నారు. 24వవార్డు, దూడవారి వీధికి చెందిన పడాల దుర్గారావు శనివారం స్వర్గస్తులయ్యారు. దీంతో ఈ నిరుపేద కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదేశాల మేరకు వార్డు అధ్యక్షుడు గోడి నర్సింహాచారి, మహిళా నాయకురాలు బెహరా వెంకటరత్నం, ఫక్కి కొండబాబు, చిన్న కృష్ణ, బీమా మిత్ర శ్రావణీ తదితరులు దుర్గారావు ఇంటికి వెళ్లి తక్షణ సాయంగా చంద్రన్న బీమా సొమ్మును రూ.5వేలు అందజేశారు. ఆందోళన చెందవద్దని అండగా వుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ నిరుపేద కుటుంబం చంద్రన్న బీమా చేయించు కోవాలని ఆయన అన్నారు. కష్టకాలంలో రూ.2 లక్షల వరకు బీమా సొమ్ము మీ కుటుంబానికి ఆదుకుంటుందన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధకాలను

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : సనపల



మృతుడి తల్లికి రూ.5000 అందజేస్తున్న సనపల వరప్రసాద్

మాధవధార : తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగు యువత ఉపాధ్యాక్షులు సనపల వరప్రసాద్ అన్నారు. శనివారం 39వ వార్డు మురళీనగర్ సెక్టర్13లో రెడ్డి శ్రీనువాసరావు(53) హఠత్తుగా మరణించారు. మోడి చంద్రన్న పథకం ద్వారా రూ. 5000లను మృతుడి తల్లికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అందిస్తున్న పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక పథకాలను ప్రవేశపెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళీనగర్ రెసిరెన్షియల్ అసోషియేసన్ అధ్యక్షులు ఎం.బ్రాహ్మనయ్య, ఎస్.జోగి నాయుడు, సత్యానాథం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 24న సింహగిరి పై రథసప్తమి వేడుకలు

సింహాచలం : సింహాచలం శ్రీవరహాలక్ష్మి నరసింహస్వామి ఆలయం లో ఈ నెల 24 న బుధవారం నాడు ఆలయం లో గల రాతి రథం పై రథసప్తమి విశేషఉత్సవం నిర్వహించనున్నారు . ఉదయం ఆరాధనా ,మంగళాశాసనం తరువాత సుమారు 7గంలకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను రాతి రథంపై ఆశీనుగావించి అభిషేఖం ,విశేషారాధన జరుపబడును అనంతరం మిగతకార్యక్రమములు ఎదావిదిగా జరుగును అని దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ తెలియజేసినారు

# గొటువాడ గ్రామంలో పొలంబడి



పొలంబడి కిట్‌లు పంపిణీ చేసిన సర్పంచ్ రమేష్

సబ్బవరం: మండలంలోని గొటువాడ గ్రామంలో శనివారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయప్రసాద్ పాల్గొని ఆయన మాట్లాడుతూ మినప పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి వస్తాయని అన్నారు. పొలంబడి కార్యక్రమం 25 ఎకరాల్లో మినుములు (పివి 31) రకములో నిర్వహించడం జరిగిందని, తెగులు తట్టుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 25మంది రైతులకు మినుముల పంటపై శిక్షణ ఇవ్వడం జరిగింది. మినుమ పంటలో చేయవలసిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వివరించారు. అనంతరం పొలంబడి కిట్‌లు రైతులకు సర్పంచ్ వడిసల రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడి టి.దుర్గాప్రసాద్, ఎటిఎంఎ ఛైర్మన్ ఎం.శంకరరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు బొండా సత్యారావు, సాలాపు సూరిబాబు, ఏఈఓ కృష్ణవేణి, బాలరాజు, జయచంద్ర, కిషోర్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తడాఖా చూపిన టాస్క్‌ఫోర్స్..

**లక్షల్లో జరిమాన**

విజయనగరం: జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎక్సైజ్ శాఖ జరిపిన దాడిలో వందలాది మంది ముద్దాయిలు దొరికారని, వీరిపై లక్షలాది రూపాయల జరిమాన విధించామని ఎక్సైజ్ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం కేసులు నమోదు చేయటం జరిగింది. విజయనగరం ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా ఈ నెల 19వ తేదీ వరకు ఈ దాడులు నిర్వహించారు. వీటిలో 762 మందిపై కేసులు సమెదు జరిగింది. 757 ముద్దాయిలు, 2వేల 528 లీటర్ల మద్యం 425 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. ఇందులో 21 మద్యం షాపులను గుర్తించి ఒక్కొక్క దుకాణానికి లక్ష రూపాయలు వంతున మొత్తం 21 లక్షల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించిన, టోకు ధరలకు విక్రయిస్తున్న 78 దుకాణాలపై కేసులు నమోదు చేసి వాటి లైసెన్స్‌లను రద్దు చేసి, 78 లక్షల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఎమ్మార్పీ ధరకన్నా ఎక్కువ ధరకు అమ్ముతున్న నాలుగు దుకాణాల లైసెన్స్‌లు రద్దు చేసి 4 లక్షల రూపాయలు జరిమానా విధించడం జరిగిందన్నారు.

నాటుసారా నిర్మూలనలో భాగంగా నాటుసారా తయారీ, రవాణా, విక్రయం చేస్తున్న 80 గ్రామాలను గుర్తించి సంబంధిత తయారీదారులపై బైండోవర్ కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా 2210 కేసులు, 1547మంది ముద్దాయిలను అరెస్టు చేశారు. 72 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 10,860 లీటర్ల సారాయి స్వాధీనం చేసుకున్నారు. సుమారు 88,640 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు.

# తోటి మానవుని ఆదుకోవడమే మానవ ధర్మం

వైసీపీ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కొటాన రాము



ఎస్‌బిఐ దగ్గర ఆటోలో ఆహార పొట్లాల పంపిణీ

సబ్బవరం: తోటి మానవుల్ని ఆదుకోవడమే మానవ ధర్మమని విశాఖ జిల్లా వైసీపీ బిసి సెల్ అధ్యక్షుడు కొటాన రాము పేర్కొన్నారు. మండల కేంద్రంలో మదర్ ఛారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంధ సంస&థ ఆధ్వర్యాన శనివారం నిరుపేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, అదనపు ఎస్ఐ బి.నరసింహమూర్తి పాల్గొని వారి చేతుల మీదుగా నిరుపేదలకు వందమందికి ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొటాన రాము మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అన్నట్లు తోటి మానవుల్ని ఆదుకోవడమే మానవ ధర్మమన్నారు. గత మూడు సంవత్సరాల నుండి మదర్ ఛారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలను ప్రశంసించారు. నేడు తోటి మానవులకు ట్రస్టు అధ్యక్షుడు వేదూరి సత్యగంగరాజు సేవ చేయడమే మార్గంగా ఎంచుకొన్నందుకు సత్యగంగరాజును కొనియాడారు.

అదనపు ఎస్ఐ బి.నరసింహమూర్తి మాట్లాడుతూ గత మూడు సంవత్సరములుగా నిరుపేదలకు సేవలు చేస్తున్న మదర్ ఛారిటబుల్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సత్యగంగరాజు మాస్టార్‌ని అభినందంచారు. అనంతరం ట్రస్టు అధ్యక్షుడు వి.సత్యగంగరాజు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే మార్గంగా ఎంచుకున్నామన్నారు. ఇది దేవుడు ఇచ్చిన వరం అన్నారు. మా సంస్థ ద్వారా ప్రతి నెల నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టి.శేఖర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన వేల్పుల వీధి గౌరమ్మ సంబరం



వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ గురునాథరావుకు షీల్డు బహుకరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

అనకాపల్లి : ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల సంబరం అంబరాన్ని అంటింది. ఈ సంధర్భంగా పురప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శించుకన్న వారిలో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ, మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, ముత్తంశెట్టి మహేష్, పరుచూరి భాస్కరరావు, దాడి రత్నాకర్, డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి, డాక్టర్ నారాయణరావు, వైసీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్, దంతులూరి దిలీప్, ఆళ్ల నాగేశ్వరరావు, వేగి త్రినాథ్, గొర్లి సూరిబాబు, మందపాటి జానకిరామారాజు, జాజుల రమేష్, సత్య నారాయణమూర్తి దేవస్ధాన చైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు, (బాబు), అనకాపల్లి డిఎస్పీ కె.వి. రమణ, సిఐలు ఎస్. విద్యాసాగర్, శ్రీనివాసరావు, ఎస్సైలు ముదిలి శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు, సూర్యప్రకాశరావు, ఎఎస్ఐ దొర, తదితరులు గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. వీరికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌరీపరమేశ్వరుల చిత్రపటాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాకాడ శంకరరావు, కార్యదర్శి మద్దాల చలపతి నాగేశ్వరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దాడి వీరభద్రరావుకి షీల్డు బహుకరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

# 26వ వార్డులో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచండి

**- కమిషనర్ హరినారాయణన్**

**- ప్రసాద్‌గార్డెన్స్, పండావీధి, బౌడారరోడ్, ఆర్.ఆర్.యం.ఆర్ రోడ్‌లో పర్యటన**

**- డ్రెయిన్లను సక్రమంగా క్లీన్ చేయండి**

**- అవసరమైతే డ్రెయిన్లను పగులగొట్టండి**



విశాఖపట్నం : జివియంసి పరిధిలోని మూడవజోన్‌కు చెందిన 26వ వార్డులో కమిషనర్ హరినారాయణన్ శనివారం క్షేత్ర పర్యటన గావించారు. ఈ సందర్భంగా ప్రసాద్ గార్డెన్స్, చేపలమార్కెట్, హెూల్‌సేల్ ఫ్రూట్ మార్కెట్, పండావీధి, బౌడరరోడ్, ఆర్.ఆర్.యం.ఆర్.రోడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రెయిన్లను సక్రమంగా క్లీన్ చేయాలని ఆదేశించారు. డ్రెయిన్ కవర్లు మూసి వేయడం వలన మురుగు నిల్వ ఉండి పోతోందని స్థానికులు పేర్కొనగా డ్రెయిన్ కవర్లు తొలగించి కాలువలు శుభ్రం చేయాలని ఆదేశించారు. కాలువ వాలు సక్రమంగా లేనందున ఇబ్బందులెదరువుతున్నాయని పేర్కొనగా అన్ని కాలువలను పరిశీలించి నివేదిక అందజేయాలని ఇ.ఇ గణేశ్వరరావును కోరారు. చెత్తను సక్రమంగా శుభ్రం చేయకపోవడం వలన అపారిశుధ్యం నెలకొనడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత హెూల్‌సేల్ ఫ్రూట్ మార్కెట్‌ను పరిశిలించి పరిశుభ్రత పాటించకపోవడంలో అసోసియేషన్ ప్రతినిధులను పరిశుభ్రత కోసం ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పండావీధిని, రాజారాంమోహన్‌రాయ్ వీధులను పరిశీలించి డ్రెయిన్ క్లియరెన్స్, పారిశుధ్యం నిర్వహించాలని సూచించారు. పండావీధిలో రోడ్డుపై మోటారుసైకిళ్ళ తదితరాలను పార్కు చేసి ఉండడంతో రెగ్యులేట్ చేయాలని ఏసిపి సత్యనారాయణకు ఆదేశించారు. తదుపరి పూర్ణా ట్రేడ్ సెంటర్‌ను పరిశీలించారు.మూడవ జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఏ.యం.ఓ.హెచ్. డా.సుధాకర్, ఏసిపి సత్యనారాయణ, ఇ.ఇ గణేష్‌కుమార్, ఏ.ఇ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామలరావులకు వివిధ అంశాలపై సూచనలు చేశారు.

# విజయభాను సంపాదకీయం

## విలువలు కాపాడాల్సిందే

ఢిల్లీ శాసన సభ్యుల సంఖ్య 70 అయినందున, రాజ్యాంగం ప్రకారం అక్కడ ముఖ్యమంత్రి సహా ఏడుగురు మంత్రులు మాత్రమే ఉండాలె. ఈ సమస్యను అధిగమించడానికి, పాలనా సౌకర్యం కోసం కొందరిని పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించుకునే విచక్షణ ముఖ్యమంత్రికి ఉండకూడదా? ఈ మాత్రం దానికి కొంపలు మునిగినట్టు- న్యాయస్థానాలలో పిటిషన్లు వేసి పరిపాలనకు ఆటంకం కలిగించడం అవసరమా? రాజకీయాలలో విలువలను కాపాడవలసిందే. చట్టబద్ధ పాలన సాగించవలసిందే. ఢిల్లీ శాసన సభలోని ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఇరవై మంది ఎమ్మెల్యేలు లాభదాయక పదవుల్లో ఉన్నందుకు, వారిని అనర్హులుగా ప్రకటించాలని ఎన్నికల కమిషన్ రాష్ట్రపతికి సూచించడంతో ఈ అంశం మళ్ళా చర్చానీయాంశం అయింది. ఈ ఎమ్మెల్యేలు ఎన్నికల కమిషన్ సూచనను వ్యతిరేకిస్తూ న్యాయ స్థానాన్ని ఆశ్రయించవచ్చు. అనర్హత తప్పకపోతే ఈ ఇరవై స్థానాలకు ఉపఎన్నికలు జరుగుతాయి. ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీలో భారీ మెజారిటీ ఉన్నందు వల్ల వీరు అనర్హులైనప్పటికీ ప్రభుత్వానికి ముప్పేమీ లేదు. కానీ ఇరవై స్థానాలకు ఒకేసారి ఉప ఎన్నికలు జరిగితే మాత్రం సంచలనమే. వచ్చే ఏడాది పార్లమెంటు ఎన్నికలు ఉన్నందున, ఈ ఉప ఎన్నికలు ఆసక్తికరంగా మారుతయి. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పార్లమెంటరీ కార్యదర్శులను నియమించడంపై కొంతకాలంగా వివాదం సాగుతున్నది. వీరికి జీత భత్యాలు, వసతులు కల్పించడం లేదని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసింది. పార్లమెంటరీ కార్యదర్శి పదవి లాభదాయక పదవి పరిధిలోకి రాకుండా, ఢిల్లీ అసెంబ్లీ మొదట్లోనే తీర్మానం కూడా చేసింది. కానీ ఈ తీర్మానాన్ని రాష్ట్రపతి ఆమోదించలేదు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం లేదనే కారణంగా వీరి నియామకాన్ని హైకోర్టు కొట్టివేసింది. దీంతో వీరు ఆ పదవులను కోల్పోయారు. ఇప్పటికే లాభదాయక పదవులు నిర్వర్తించిన నేపథ్యంలో వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఒకరు రాష్ట్రపతికి పిటిషన్ పెట్టుకున్నారు. దీని పర్యవసానంగా వీరిపై కత్తి వేలాడుతున్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టసభ ప్రభుత్వాన్ని నియంత్రిస్తుంది. ఈ నేపథ్యంలో చట్టసభ సభ్యులు ప్రభుత్వ ప్రలోభాలకు లొంగకుండా స్వతంత్రంగా వ్యవహరించాలనే ఉద్దేశంతో, వీరు లాభదాయక పదవులు నిర్వహించకూడదని రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. అయితే ఏది లాభదాయక పదవి అనే సందిగ్ధత నెలకొన్నది. వివిధ సందర్భాలలో న్యాయస్థానాల తీర్పుల ప్రాతిపదికగా కొంత స్పష్టత ఏర్పడ్డది. అయినప్పటికీ ఈ విషయంలో సందర్భానుసారం విజ్ఞతతో వ్యవహరించాల్సిందే తప్ప స్పష్టంగా రేఖ గీయడం సాధ్యం కాదు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు విధాన నిర్ణయాలలో సోనియాగాంధీ క్రియాశీల పాత్ర తెలిసిందే. సోనియా ఎంపీగా ఉంటూనే, జాతీయ సలహా మండలి అధ్యక్షురాలిగా వ్యవహరించారు. దీనివల్ల ఆమె లాభదాయక పదవిలో ఉన్నారనే వివాదం తలెత్తింది. ఈవివాదం నుంచి బయటపడటానికి సోనియా ఎంపీ సీటుకు, జాతీయ సలహా మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆ వెంటనే జరిగిన ఉప ఎన్నికలో మళ్ళా లోక్‌సభకు ఎన్నికయ్యారు. జాతీయ సలహా మండలితో పాటు, మరో 55 రకాల పదవులను లాభదాయకత నుంచి మినహాయించే బిల్లును పార్లమెంటు ఆమోదించింది. కానీ నాడు రాష్ట్రపతిగా ఉన్న అబ్దుల్ కలాం ఈ బిల్లును తిప్పిపంపారు. లాభదాయక పదవి నిర్వచనం అస్పష్టంగా ఉన్నదని, దీన్ని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఏకరీతిలో వర్తింపజేయాలని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. కానీ ఏ సవరణలు చేయకుండానే బిల్లును రెండవసారి పంపడంతో కలాం ఆమోదించారు. ఈచట్టం ద్వారా మినహాయింపు లభించిన తరువాత సోనియా మళ్ళా జాతీయ సలహా మండలి అధ్యక్ష పదవి చేపట్టారు. పార్లమెంటరీ కార్యదర్శుల విషయమై వివాదం సాగుతున్నప్పటికీ, ఈ నియామకాలు కొత్తవేమీ కాదు. బ్రిటన్ సహా పలు దేశాలలో పూర్వకాలం నుంచి ఉన్నాయి. సహాయ మంత్రి మాదిరిగా, దీనిద్వారా మంత్రి పదవికి తర్ఫీదు లభిస్తుంది. మంత్రులకు భారం తగ్గుతుంది. 1990 దశకం చివరిలో బీజేపీకి చెందిన సాహిబ్‌సింగ్ వర్మ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ఎమ్మెల్యేను పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన షీలాదీక్షిత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముగ్గురు ఎమ్మెల్యేలు పార్లమెంటరీ కార్యదర్శులుగా ఉన్నారు. హర్యానా, పంజాబ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక తదితర పదకొండు రాష్ట్రాలలో పార్లమెంటరీ కార్యదర్శులు ఉన్నారు. ఈ పార్లమెంటరీ కార్యదర్శుల నియామకంపై పంజాబ్- హర్యానా హైకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నది.

## గణతంత్ర వేడుకలకు 100 అడుగుల వేదిక



దిల్లీ: దేశరాజధాని దిల్లీలో వచ్చే వారం జరగనున్న గణతంత్ర వేడుకలకు పెద్ద ఎత్తున సన్నాహకాలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది వేడుకలకు ఆసియా దేశాధినేతలు ప్రత్యేక అతిథులుగా హాజరవుతున్న విషయం తెలిసిందే. వారందరూ మోదీతో పాటు ఒకే వేదికపై ఆశీనులు కానున్నారు. ఈ సందర్భంగా రికార్డు స్థాయిలో వేదికను రూపొందిస్తున్నారు. పది దేశాధినేతలు ఆసీనులయ్యేందుకు వీలుగా దాదాపు 100 అడుగుల పొడవైన బుల్లెట్ ప్రూఫ్ వేదికను సిద్ధం చేస్తున్నారు. గత ఏడాది ఏర్పాటు చేసిన దాని కంటే ఈ వేదిక మూడింతలు పెద్దది.

గణతంత్ర వేడుకల్లో థాయిలాండ్, వియత్నాం, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, మయన్మార్, కాంబోడియా, లావోస్, బ్రూనే దేశాలకు చెందిన నేతలు హాజరుకానున్నారు. ఈ నెల 24 నుంచి ఆయా దేశాలకు చెందిన నేతలు భారత్ రానున్నారు. అతిథుల కోసం తాజ్ ప్యాలెస్, తాజ్ మన్‌సింగ్, మౌర్య షెర్టాన్, లీలా ప్యాలెస్, ఒబెరాయ్ హోటళ్లలో బస ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ వర్గానికి చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రతీ దేశాధినేత కాన్వాయ్‌లో తొమ్మిది లగ్జరీ కార్లు ఉండనున్నాయి.

రిపబ్లిక్ డే రోజున దేశాధినేతలు తొలుత రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి వారిని అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ వేదిక దగ్గరకు తీసుకురావడం జరుగుతోంది. ఒక్కో నిమిషం తేడాతోనే దేశాధినేతలు వేదిక వద్దకు చేరుకుంటారు. ప్రొటోకాల్ ప్రకారం ముందుగా బ్రూనే ప్రధాని వేడుకలు జరిగే వేదిక వద్దకు చేరుకోగా..

చివరగా థాయిలాండ్ రాజు రానున్నారు. గణతంత్ర వేడుకల సన్నాహాల సందర్భంగా జనవరి 18 నుంచి 26 వరకు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 10.15గం. నుంచి మధ్యాహ్నం 12.35 వరకు ఎటువంటి విమాన సేవలు ఉండబోవని అధికారులు తెలిపారు.

## ఉలిక్కి పడ్డ బుద్ధ గయ

పట్న : భారీ ఉగ్ర కుట్రను బిహార్ పోలీసులు భగ్నం చేశారు. అప్రమత్తమై బోధ్(బుద్ధ) గయలో మరో మారణ హోమం జరగకుండా నిలువరించగలిగారు. దలైలామ పర్యటన, రిపబ్లిక్ డే నేపథ్యంలో తనిఖీలు చేపట్టిన పోలీసులు రెండు క్రూడ్ బాంబులను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి.. తనిఖీలను విస్తృతం చేశారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... బౌద్ధ గురువు దలైలామా ప్రస్తుతం భోద్ గయలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా తనిఖీలు కొనసాగుతుండగా.. వంట గదిలో ఓ స్వల్ప పేలుడు సంభవించింది. తొలుత గ్యాస్ లీకేజీ అని భావించిన పోలీసులు.. తర్వాత ఫ్లాస్క్‌లో బాంబు అమర్చి పేలుడుకు పాల్పడినట్లు నిర్ధారించారు. వెంటనే బాంబ్ స్క్వాడ్ రంగంలోకి దిగి ముమ్మరంగా తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో కాలచక్ర మైదానంలో రెండు శక్తివంతమైన బాంబులను స్వాధీనం చేసుకున్నారు. దలైలామా శుక్రవారం తన కార్యక్రమాలను ముగించుకుని వెళ్లిన కాసేపటికే ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి.

కాగా, 2013 బుద్ధ గయలో వరుస పేలుళ్లు(9 చోట్ల) దేశం మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. అయితే అదృష్టవశాత్తూ ప్రాణ నష్టం మాత్రం సంభవించలేదు. ఈ ఘటన తర్వాత సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని ఆలయ ప్రాంగణంలో మోహరించేందుకు కేంద్ర హోం శాఖ ప్రయత్నాలు చేసినా.. అవి సఫలం కాలేదు. దీంతో ఆలయ సిబ్బంది ప్రైవేట్ సెక్యూరిటీని నియమించుకుంది.

## ఆధార్ సీడింగ్‌తో ఇక ఒక్కటే పీఎఫ్ ఖాతా

AADHAAR

కోల్‌కతా: పీఎఫ్ ఖాతాతో ఆధార్ సీడింగ్ పూర్తయితే ఒక వ్యక్తికి ఒకటి కన్నా ఎక్కువగా ఉన్న ఖాతాలను తొలగించడం సులభమవుతుందని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ(ఈపీఎఫ్ఓ) తెలిపింది. ఆధార్, బ్యాంకు ఖాతాలతో అనుసంధానం వల్ల బహుళ పీఎఫ్ ఖాతాలను గుర్తించి తొలగించడానికి వీలవుతుందని అడిషనల్ సెంట్రల్ పీఎఫ్ కమిషనర్ సిన్హా శుక్రవారం తెలిపారు.

కోల్‌కతాలో పీఎఫ్ ఫండ్ నిర్వహణపై నిర్వహించిన సదస్సు సందర్భంగా స్థానిక పీఎఫ్ కమిషనర్ నవేందు రాయ్ మాట్లాడారు. సార్వత్రిక ఖాతా సంఖ్యను ఆధార్‌తో అనుసంధానం చేయడం వల్ల ఉద్యోగులు కొత్త సంస్థకు తమ పీఎఫ్ ఖాతాను బదిలీచేయనవసరం లేదని, అది ఆటోమేటిక్‌గా బదిలీ అవుతుందన్నారు.గడువు ముగియక ముందే ఖాతా నుంచి నగదు ఉపసంహరణకు స్వీయ ధ్రువీకరణ విధానాన్ని ప్రారంభించామని తెలిపారు.

## ఆస్ట్రేలియా గ్రూప్‌లో భారత్‌కు చోటు



న్యూఢిల్లీ: క్షిపణి సాంకేతికత నియంత్రణ కూటమి (ఎంటీసీఆర్), వాసెనార్ గ్రూప్‌లలో స్థానం దక్కించుకున్న భారత్‌కు జీవ, రసాయనిక ఆయుధాల నియంత్రణ సంస్థ అయిన ఆస్ట్రేలియా గ్రూప్‌లోనూ చోటు దక్కింది. జీవ, రసాయనిక ఆయుధాలను అభివృద్ధి చేసుకోకుండా.. వీటి తయారీకి అవసరమైన పరికరాలు, ముడిపధార్థాలు, సాంకేతిక వ్యాప్తిని వ్యతిరేకించే దేశాలను సమన్వయం చేసే, సామరస్యపూర్వక ఎగుమతుల నియంత్రణను పర్యవేక్షించే స్వచ్ఛంద సంస్థగా ఆస్ట్రేలియా గ్రూప్ (ఏజీ) పని చేస్తోంది.

అణ్వాయుధ నిరాయుధీకరణ లక్ష్యాలను చేరుకోవటం, అంతర్జాతీయ భద్రతలో ఈ సభ్యత్వం పర స్పర ప్రయోజనకారిగా ఉంటుందని భారత విదేశాంగ ప్రతినిధి రవీశ్ కుమార్ పేర్కొన్నారు. ఏజీలో సభ్యత్వం భారత విశ్వసనీయత మరింత పెరిగేందుకు దోహదపడుతుందన్నారు.

2016లో ఎంటీసీఆర్‌లో, గతేడాది వాసెనార్ గ్రూప్‌లో భారత్ సభ్యత్వం పొందిన సంగతి తెలిసిందే.

## కవి సమయం

### స్వార్థపరులు ప్రజలకు మంచి చేయరు

స్వార్థం అనేది మనిషికి ఉండే దుర్గుణాలలో ఒకటి. స్వార్థం వీడితే మనిషి మనస్సు దైవత్వంతో నిండిపోతుంది. అయితే నేడు అందరిలోనూ స్వార్థం ఎక్కువైపోయింది. దేశాన్ని నడిపించే నాయకులు, అధికారులు స్వార్థంతో దేశప్రగతికి తూట్లు పొడుస్తున్నారు. నాయకులు, అధికారులు స్వార్థచింతన మానితే మనదేశం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. తమ వారికి మాత్రమే మేలు జరిగే పథకాలను ప్రవేశపెడుతున్నారు. తమకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారు. ఆ పార్టీ ఈ పార్టీ అవి ఏమీ లేదు. అంతా దొంగలే. ఖరీదయిన ఖద్దరు దొంగలు కాబట్టి మనం నాయకులను ఎన్నుకొనేటప్పుడు మంచి వ్యక్తిత్వం, సేవా దృక్పథం ఉన్నవారిని ఎన్నుకోవాలి. అప్పుడు మనకు మేలు కలుగుతుంది. రాజకీయ నాయకులు తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తే అధికారులు కూడా సక్రమంగా పనిచేస్తారు. కానీ నేటి నాయకులు ఎన్నికలలో విపరీతంగా ధనాన్ని ఖర్చు చేసి అధికారంలోకి వచ్చాక దానికి పదిరెట్లు ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నారు. ప్రజలు కూడా నోట్లకి ఓట్లను అమ్ముకుంటున్నారు. స్వార్థపరులగు రాజకీయ నాయకుల గురించి ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'క్రూరమృగము నడవి గూల్చ వేటయగును
క్రూరు నూర గూల్చ నేరమగును
స్వార్థపరులు చేయు చట్టము లిట్లుండు
త్రిపురనేని వాణి తెలుగుబాణి'

...కవితా రచన
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : మాఘ; తిథి: చవితి మ.12.43; పూర్వాభాద్ర తె.4.26; ఉ.వ.10.08ల 11.48.

ఆదివారం 21-01-2018

**మేషం** : స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. క్రయ విక్రయ రంగాలలోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుం బీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహిం చండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరు లతో ఏకీభావం కుదరదు. ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్త రిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ యత్నాలకు సన్నిహితుల ప్రోత్సాహం, సహకారం అందిస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. ఉద్యోగస్తులు తోటివారి కారణంగా అధికారులతో మాట పడవలసి వస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహా రాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కాన వస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అను కూలిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. రాజకీయాల్లో వారికి తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపారస్తులకు లాభదాయకం. ఉపాధ్యాయులు ఒత్తిడి సమస్యలకు లోనవుతారు. ఎదుటివారు మీకు సమఉజ్జీలేనని గ్రహించండి. గత అనుభవాలు జ్ఞప్తికి రాగలవు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. విద్యార్థులకు అతి ఉత్సాహం వల్ల సమస్యలు తలెత్తుతాయి. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు. నూతన అగ్రిమెంట్లు వాయిదా వెయ్యండి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. నిరుద్యోగులు భవిష్యత్ గురించి పథకాలు వేసిన సత్ఫలితాలు పొందుతారు. ఖర్చులు అధిక మవు తాయి. **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు మంద కొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహుతమతులు అందజేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోస పోయే ఆస్కారం కలదు. **మీనం** : ఆర్థిక విష యాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికా రులతో అవగాహన కుదరదు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు ఒడిదు డుకులు తప్పవు. కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.

## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



భారత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకునేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవించాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

### సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ఊబకాయం తగ్గటం... ఇక సునాయాసం

విజయనగరం: ఏమందు..మాకూ లేకుండా మనచేతుల్లో...మన చేతల్లో ఉన్న కిలుకులతో ఊబకాయాన్ని సునాయాసంగా తగ్గించుకోవచ్చని వీరమాచనేని రామకృష్ణారావు రుజువు చేస్తున్నారని... ఈ మేరకు 21వ తేదీ సాయంత్రం కాకతీయ కళ్యాణమండపంలో ఊబకాయులు తదితర వ్యాధులతో బాధపడే వారు ఉచితంగా ఈ కార్యక్రమంలో పాల్గొని... వారి బాధలనుంచి విముక్తి కావచ్చునని కాకతీయ కళ్యాణమండప అసోసియేషన్ అధ్యక్షులు కిలారు సాంబశివరావు తెలిపారు. కేవలం నెలల వ్యవదిలోనే చాలా వ్యాధులను ఆహార నియమాల ద్వారా శనివారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తగ్గించవచ్చని ఆయన నిరూపించారని పేర్కొన్నారు.కృష్ణాజిల్లాలోని మైలవరం, కానూరు, లైలా కాలేజీ గ్రాండ్స్, చల్లపల్లి, బందరు, గుడివాడ తదితర ప్రాంతంలో సుఘర్, బి.పీ, ఒబెసిటి, కొలెస్ట్రాల్, థైరాయిడ్, స్పాండిలైటిస్, సొరియాసిస్ తదితర వ్యాశులను నియంత్రించేందుకు అనేక శిబిరాలను నిర్వహించారని... మంచిఫలితారు రాబట్టడం జరిగిందని తెలిపారు.

కేవలం ఆహార సియమాలద్వారా వ్యాధులను నియంత్రించే విదానాన్ని ఉచితంగా అందించేందుకు ఆదివారం సాయంత్రం కళ్యాణమండపంలో శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంల సంస్థ కార్యదర్శి జె.శరత్ బాబు, కోశాధికారి తిపిటనేని అప్పారావు, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీల్లో ఆడితే... ఉద్యోగం ఖాయం

విజయనగరం : అంతర్జాతీయ, జాతీయ బాడ్మెంటెన్ పోటీల్లో ఆడిన వారికి ఉద్యోగం ఖాయమని జాతీయ బాడ్మెంటెన్ సంస్థ ఛైర్మన్ పున్నయ్య చౌదరి తెలిపారు.

చాలామంది సకాలంలో స్పందిచకపోవటం వల్ల క్రీడా కోటాలో ఉన్న ఉద్యోగాలు భర్తీ కావలసిన పరిస్థితి ఉందని అన్నారు.

కొంత మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో పేపీ.. ఎయిర్ ఫోర్స్.. లాంటివే కావాలని పట్టు బడటం వల్ల అవ కాశాలు కోల్పోతున్నారని తెలిపారు.

తక్కువ విద్యార్హత ఉన్నప్పటికీ స్పోర్ట్స్ కోటా ద్వారా తగిన ఉద్యోగ వకాశం కల్పించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



చెక్కును అందజేస్తున్న విజయ్‌బాబు

నర్సీపట్నం : నరాల వ్యాధితో బాధపడుతూ విశాఖపట్నం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన మూకల అమ్మాజీకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2లక్షల 7 వేలు చెక్కును అయ్యన్న యువసేన అధ్యక్షులు సిహెచ్.విజయ్‌బాబు శనివారం అందజేశారు. మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామానికి చెందిన మూకల రమణబాబు భార్య అమ్మాజీకి అనారోగ్యంతో నరాలన్నీ చచ్చుబడిపోయాయి. అచేతనంగా ఉన్న ఆమెను విశాఖపట్నం సెవెన్ హిల్స్ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తీసుకు వెళ్లారు. వైద్యానికి సుమారు రెండు లక్షలకు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. రహదారులు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ప్రస్తుతం తిరిగి కోలుకున్న అమ్మాయజీకి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి చెక్కు మంజూరైంది. ఆ చెక్కును క్యాంపు కార్యాలయంలో విజయ్ పాత్రుడు రమణబాబు దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిడుతూరు ఎంపీటీసీ శీరంరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాసుపల్లి గణేష్ కుమార్, రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, ప్రభుత్వ విప్ గణబాబు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీశా, రాష్ర పార్టీ కార్యదర్సి ఎమ్.డి.నజీర్, రూరల్ జిల్లా ప్రదాన కార్యదర్సి బుద్ద నాగ జగదీశ్ శనివానం విశాఖపట్నం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యలయం (ఎన్.టి. ఆర్ భవన్)లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగు దేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.



విజయనగరంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రామతీర్ధం గ్రామంలో శనివారం కళారాధన కార్యక్రమంలో శాస్త్రీయ గానకచేరి చేస్తున్న డి.వి. మధుమూర్తి, సహవాయిద్యకారులుగా ఎం.వి. కామేశ్వరరావు (వయోలిన్), ఎం. వెంకటరమణ (మృదంగం).

## 22న అమ్మకు వందనం కార్యక్రమం



ఎంఇఒ సాయి శైలజ

నర్సీపట్నం : ఈ నెల 22న వసంత పంచమి సందర్భంగా విద్యాశాఖ, సర్వశిక్షా అభియాణ్ అమ్మకు వందనం కార్యక్రమం అన్ని ఉన్నత పాఠశాలల్లో నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి సాయిశైలజ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మాతృమూర్తులకు జరిగే వసంత పంచమి సందర్భంగా జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని తల్లిదండ్రులకు సమాచారం పంపించాలన్నారు. తల్లులు అందరికి వారి పిల్లలచే పాదాభిషేకం, పాధాభి వందనాలు చేయించాలన్నారు. తరగతిలో ప్రతిభ చూపిన తల్లిదండ్రులకు సన్మానించాలన్నారు. అదే విధంగా 22 ఉదయం విద్యార్థులకు అమ్మ గొప్పతనం పై వృక్తత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు అందరు అమ్మకు వందనం కార్యక్రమంపై పై కార్యక్రమాలను నిర్వహిం చాలని ఆమె ఆదేశించారు.

### ఫిబ్రవరి తొలివారంలో

## ఎన్టీఆర్ గృహ ప్రవేశాలు

నాతవరం : ఇప్పటికే పూర్తయిన ఎన్టీఆర్ ఇళ్లకు ఫిబ్రవరి మొదటి వారంలో గృహ ప్రవేశాలు చేయనున్నట్లు గృహనిర్మాణశాఖ డిఈఈ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరు లతో మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో 2016-2017 సంవత్సరానికి 1,250 ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు చేయగా, 844 ఎన్టీఆర్ ఇళ్లు పూర్తయ్యాయన్నారు. అలాగే 2017-2018, 2018-2019 సంవత్సరాలకు 2,200 ఇళ్లు మంజూరు కాగా, 220 ఎన్టీఆర్ ఇళ్లు పూర్తయ్యాయన్నారు. 2014 జూన్ తర్వాత 2016 జూన్ మధ్యలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇళ్లు నిర్మించు కున్న వారి ఇళ్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలించడం జరుగు తుందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 1,238 ఇళ్లు ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మించడం జరిగిందన్నారు. ఇందులో 289 అనర్హులుగా తాము గుర్తించామన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈఈ సుబ్రహ్మణ్యం ఉన్నారు.



ఫిబ్రవరి 16 నుంచి 18 వరకు జరగబోయే ఆల్ ఇండియా బుడొకన్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ ట్రోఫీని ఆవిష్కరించిన డా:విజయ ప్రసాద్ మళ్ళ మరియు శాసన మండలి సభ్యులు మాధవ్ తదితరులు

## పెదనాగమయ్యపాలెంలో కేంద్ర కమిటీ పర్యటన



భీమునిపట్నం : భీమిలి మండలం పెధనాగమయ్య పాలెం లో జాతీయ సమీక్ష కమిషన్ పర్యటన జరిగింది సి.ఆర్.సి. కమిషన్ సభ్యులు వి.కె .మెహ్రా అద్యక్షతన వచ్చిన బృదం సంసద్ ఆదర్సగ్రామ యోజన గ్రామమైన పెద నాగమయ్య పాలెం సందర్శించారు ఈ బృదం జిల్లాలో గత నాలుగు రోజులుగా పర్యటిస్తూ వివిధ కేంద్ర ప్రభుత్వ పధకాలు అమలు తీరు సమీకి ్షస్తున్నారు భీమిలి మండలం లో ఎస్.జీ.ఎ పథకం అమలు తీరు మండల పరిషత్ అధికారి కె.హరిప్రసాద్ వివరించారు

తరువాత చేపట్టిన వివిధ పనులను క్షేత్ర స్థాయి లో పరిశిలించారు.ఈ పర్యటనలో ఎం.ఐ.ఎస్ .జాయింట్ కమిషనర్ వాణి,ఎన్ ఆర్ జీ ఎస్ కౌనిసిల్ సభ్యులు మరియు ఎస్.రాయవరం మండల పరిషత్ అద్యక్షులు పెరుమల్ రాజు ,జెడ్పీటీసీ ఎస్ అప్పారావు,ఆర్ .డబ్యు.ఎస్ ,హౌసింగ్ పి.ఆర్ ,డి.ఇ ,ఎం.ఇ.ఒ.తదితరులు పాల్గొన్నారు.

### నేడు భీమరశెట్టి కుటుంబీకుల

## ఆత్మీయ సమావేశం

అనకాపల్లి : పట్టణంలోని నూకాంబిక ఆలయ సమీపంలో ఉన్న జెవల్ హైస్కూల్ ప్రాంగణంలో భీమరశెట్టి కుటుంబీకుల ఆత్మీయ సమావేశం 21న నిర్వహిస్తామని నిర్వాహకులు భీమరశెట్టి వరహానూకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. పట్టణంలోని భీమరశెట్టి కుటుంబీకులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

### ఈ నెల 26 నుంచి

## క్రైస్తవ ప్రార్ధనా వారోత్సవాలు



భీమిలీ : భీమునిపట్నం లో పాస్టర్లు ఫెలోషిప్ యూత్ ఫర్ జోసేస్ ప్రేమాలయం సంయుక్త పర్యవేక్షణ లో ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకూ భీమిలి గ్రంధాలయం ప్రక్కన గల ఖాళీ స్థలం లో జరుగుతాయని నిర్వహకులు తెలిపారు. పాస్టర్ ఎస్.కె.చౌదరి మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం ఈ కార్యక్రమాలు ప్రతీ రోజు ఉదయం జరుగు తాయని తెలిపారు. ఇందులో సభ్యులు టి.లెమ్యుల్ రాజు, రవికుమార్ ,బి.డేవిడ్ రాజు, కె.శేఖర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

### భీమిలిలో

## నేడు ఉచిత హోమియో వైద్య శిబిరం

భీమునిపట్నం : కలిగొట్ల సిగ్నశ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యంలో ఈ రోజు ఉచిత హోమియో వైద్య శిభిరం జరుగుతుందని ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీరామచంద్రమూర్తి తెలిపారు.చిన్నబజారు సమీపంలో తన స్వగృహంలో ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12.30 వరుకు శిభిరం జరుగుతుందని చెప్పారు ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## ఘనంగా ఆనంద్ జన్మదిన వేడుకలు

యలమంచిలి రూరల్ : ఐకాన్ కృషి ఆసుపత్రి సిఇఒ, టీడీపీ పట్టణశాఖ అధ్యక్షుడు ఆడారి ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలు, ఆయన అభిమానులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. పుట్టిన రోజు సందర్భంగా క్రీడా పోటీలతో పాటు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పలు వార్డుల్లో రక్తదాన శిబిరం, వైద్య శిబిరాలతో పాటు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆనంద్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ యలమంచిలి పట్టణమంతా భారీగా ఫ్లెక్సీలు, బేనర్లు వెలిశాయి. నియోజకవర్గంలోని పలువురు టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అప్పన్న అనుబంధ ఆలయాల్లో భీష్మఏకాదశి ఉత్సవాలు

సింహాచలం : శ్రీవరహాలక్ష్మి నరసింహ స్వామి అనుబంధ ఆలయములలో భీష్మ ఏకాదశి ఉత్సావాలు ఈ క్రింద విధంగా జరగనున్నాయి 28 వ తేదీన కొండపైన త్రిపురాంతక ఆలయం (శివాలయం )లో రాత్రి 9:30 నిం లకు తిరువీది ఉత్సవం అనంతరం గౌరీ కల్యాణం జరపబడును 28 వ తేదీన కొండ ద్రిగువునగల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం లో సాయంత్రం 4 గం లకు తిరువీది అనంతరం రాత్రి 7 గం లకు కళ్యాణమహోత్సవం జరపబడును . 28 వ తేదీన మాధవ ధారలో గల మాధవస్వామి ఆలయంలో 6 గం లకు కళ్యాణమహోత్సవమ్ అనంతరం 8 :30 నిం లకి తిరువీది ఉత్సవం 28 వ తేదీన మాధవ ధారలో గల వేణుగోపాల స్వామి ఆలయంలో రాత్రి 7 :30 నిం లకు కళ్యాణ మహోత్సవం అనంతరం 9 గం లకు తిరువీధి ఉత్సవం జరపబడును అని దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ తెలిపారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

## పనులను వేగవంతం చేయండి

### - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం, జనవరి 20 :- జివియంసి పరిధిలో నిర్వహిస్తున్న వివిధ పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. తన ఛాంబర్‌లో శనివారం విభాగాధిపతులతో వివిధ అభివృద్ధి, రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ పై దృష్టి సారించి ఆస్తిపన్ను, నీటిపన్ను, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సల వసూళ్ళపై ప్రత్యేక శ్రద్ధవహించలాని సూచించారు. డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సుల పెంపకం, వసూలుపై ఫిబ్రవరి 1 లోగా నోటీసులు జారీ చేసి, ఏప్రిల్ నుండి వసూలు చేయాలని ఆదేశించారు. వివిధ శాఖలు, ప్రభుత్వ సంస్థల నుండి జివియంసికి రావలసిన నిధులను రాబట్టడానికి ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించాలని కోరారు. 14వ ఫైనాన్స్ నిధులు, స్వచ్ఛ భారత్ మిషన్‌కు సంబంధించి స్వచ్ఛాంధ్రకార్పొరేషన్ నుండి రావలసిన నిధులపై శ్రద్ధవహించాలని ఆదేశించారు.

అందరు హెచ్.ఓ.డి లు ఇ-ఆఫీస్ ద్వారా ఫైళ్ళను నిర్వహించాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్‌ను శతశాతం నిర్వహించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా అన్ని జోనల్ కార్యాలయాలులో బయోమెట్రిక్, ఈ-ఆఫీస్ అమలుపై దృష్టిసారించాలని కోరారు. అదేవిధంగా మేన్‌పవర్‌ను అవసరమున్న చోట సక్రమంగా, సమర్ధవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్లు జి.వి.వి.యస్ మూర్తి , యస్.యస్ వర్మ, సకలారెడ్డి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, ఏ.డి.హెచ్ దామోదర్, ఎఫ్ ఏ అండ్ ఏ ఓ సి.హెచ్ ప్రసాదరావు, సిసిపి విద్యుల్లత, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్ అందరు యస్.ఇలు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.
M.O.P.501/2017

Between:
A.Nalini ...Petitioner
And:
D.Nageswara Rao and 2 others ...Respondents

To
1st Respondent
Digumarthi Nageswara Rao,
S/o.Nookaraju
D.No.36-95-152
Kapparada, 35th Ward
Visakhapatnam,
(Driver of the Auto bearing No.AP 31 W 5048)

**NOTICE**

Please, take notice that the above named petitioner filed the above application before the Honourable Court for claiming compensation of **Rs.1,50,000/-,** due to the injuries sustained by her in a motor accident and the same was posted to **06-02-2018** for your appearance either in person by an authorized representative at **10.30 A.M.** before the Honourable II Additional District Judge at Visakhapatnam, failing which the matter will be decided in your absence.

**(As per the order of the Honourable II Additional District Judge Court at Visakhapatnam)**

P.LAKSHMANA RAO,
Advocate
Visakhapatnam-16.
Cell No.9440633565

# ఒలింపియాడ్‌లో శ్రీవేదకు 2వ ర్యాంక్


విత్తనాల భువన శ్రీవేద

అమలాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో జరిగిన ఒలింపియాడ్ పరీక్షల్లో అమలాపురం గొల్లగూడెం ఆదిత్య ఐఐటి స్కూల్ విద్యార్థినీ విత్తనాల భువన శ్రీవేద జిల్లాస్థాయిలో 2వ ర్యాంక్ సాధించింది. ఇటీవల నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలోని అన్ని ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల్లోని ఉత్తమ విద్యార్ధులకు ఒలింపియాడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో అమలాపురం ఆదిత్య విద్యార్థినీ శ్రీవేద తూర్పు గోదావరి జిల్లాస్థాయిలో 2వ ర్యాంకును కైవసం చేసుకుంది. అంతేకాకుండా అమలాపురం స్థాయిలో ప్రధమ ర్యాంక్ సాధించింది. ర్యాంకు సాధించిన శ్రీవేదను పలువురు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఘోర అగ్నిప్రమాదం : 9మంది మృతి



దిల్లీ: దేశ రాజధానిలోని బవానా ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నగరంలోని పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన ఈ ఘోర అగ్నిప్రమాదంలో తొమ్మిది మంది మృతిచెందినట్టు సమాచారం. పారిశ్రామిక వాడలోని ప్లాస్టిక్ పరిశ్రమ గోదాంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 10 అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బేటీ బచావో.. బైటీ పడావోపై ఇంటింటా ప్రచారం

యానాం : బేటీ బచావో.. బైటీ పడావోపై గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ చైల్డ్ లైన్ సంస్థ ఆద్వర్యంలో మెట్టకూరు, గణపతినగర్, ఆదిఆంధ్రాపేట, రమాబాయి కాలనీలలో విద్యార్థులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింకీ కరపత్రాలను పంపిణీ చేశారు. బాల్య వివాహాల నివారణ, ఆడ పిల్లలపై సమాజంలో జరుగుచున్న దాడులపై జాగ్రత్తలు తదితర అంశాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఆడపిల్లలను చదివించి అన్ని రంగాలలో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతా రామజోగి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ప్రియాంక, బి. శ్రీనివాసరావు, అన్నెం రామకృష్ణారావు, అంగన్‌వాడీ టీచర్లు, డ్వాక్రా గ్రూపు సభ్యులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సభను విజయవంతం చేయాలి

యానాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న జరగనున్న రాష్ట్ర నాయీ బ్రాహ్మణ మహాసభను విజయవంతం చేయాలని యానాం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు డేవిడ్ పిలుపునిచ్చారు. విజయవాడ పటమట బెంజ్ సర్కిల్ సమీపంలోని మేరిస్టెల్లా ఇండోర్ స్టేడియంలో 30వ తేదీన జరిగే మహా సభకు రాష్ట్ర నలుమూలల నుంచి పలువురు ప్రముఖులు హాజరు కానున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో నాయీ బ్రాహ్మణ సంఘం నుంచి ప్రధానంగా 8 డిమాండ్లపై చర్చ జరగనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి తాను గౌరవ అతిధిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మహా సభకు నాయీ బ్రాహ్మణ వృత్తి ఉద్యోగ వైద్య వ్యాపారులతో పాటు మహిళలు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# విచ్చలవిడిగా కోడి పందాలు, గుండాట బల్లలు

అచ్యుతాపురం: మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి తీర్థాల సందర్భంగా కోడి పందాలు, గుండాట బల్లలు, జూదాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. అయినా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడంలేదని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుప్రీమ్‌కోర్టు ఆదేశాలు భేఖాతరు చేస్తూ యధేచ్ఛగా కోడి పందాలు నిర్వహించారు. పోలీసు స్టేషన్‌కు దగ్గర్లో ఉన్న గ్రామాల్లోనే కోడి పందాలు, గుండాట బల్లలు నిర్వహించినా పట్టించుకోకపోవడపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. సామాన్యులపై మాత్రం కేసులు నమోదు చేస్తున్నారే తప్ప రాజకీయ అండదండలు ఉన్నవారి జోలుకుమాత్రం వెళ్ళటంలేదని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

# దుర్గా ప్రసాద్ బృందానికి ఉత్తమ కళాజాత అవార్డు


సిఎం చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న కళాజాత బృందం

రావులపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతష్టాత్మంగా చేపట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా 10 రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో తమకు ఉత్తమ పురస్కారం లభించిందని యడవల్లి దుర్గా ప్రసాద్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో పాల్గొన్న కళాజాత బృందాల్లో యడవల్లి దుర్గాప్రసాద్ బృందాన్ని జిల్లాలోనే ఉత్తమ కళాజాత బృందంగా ఎంపిక చేయడం, అమరావతిలో సిఎం చేతులమీదుగా ఈ అవార్డు అందుకోవడం పట్ల శనివారం డిసిఎమ్ఎస్ చైర్మన్ కె.వి. సత్యానారాయణరెడ్డి, సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, సెక్రటరి దుర్గా ప్రసాద్ లు అభినందించారు.

# మత్స్యకారులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే



కాకినాడ : మత్స్యకారులను అన్నివిధాలా ఆదుకొంటామని ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం మత్స్యకార సమస్యలపై బోట్ ఓనర్స్ మరియు అధికారులతో మత్స్యకార శాఖ ట్రైనింగ్ సెంటర్ నందు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భం గా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ మత్స్యకార సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.సబ్సిడీ డీజిల్,వేట నిషేద సమయంలో మత్స్యకారులకు అందిస్తున్న పరిహారం, సముద్రంలో చనిపోయిన మత్స్యకారులకు అందిస్తున్న ఆర్థిక సహాయం తదితర అంశాలపై చర్చించారు.

అనంతరం వేట సమయంలో చనిపోయిన మత్స్యకార కుటుంబాలకు ఆర్థికసహాయం అందించారు.

## రావులపాలెంలో కైలాస రథం ప్రారంభం



రావులపాలెం : మనిషి చివరి నిమిషంలో తోడు ఉండాలి అనే ఉద్దేశ్యంతో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో 2017లో స్కూలు విద్యార్ధులద్వారా సేకరించిన డొనేషన్లతో ఏర్పాటు చేసిన కైలాస రథాన్ని శనివారం శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రావులపాలెంలో సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సంస్థ సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యంకు జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్, రాష్ట్ర వైఎస్సార్సీపి కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, డా॥ గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరి), ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, మండల టిడిపి అధ్యక్షులు వెలగల శ్రీనివాసరెడ్డి, మండల ప్రతిపక్షనేత కుడుపూడి శ్రీనివాస్, బండారు సంజీవ్, బండారు వెంకట సత్తిబాబు, పి.వి.ఎస్. సూర్యకుమార్, సిఆర్‌సి అధ్యక్షులు మల్లిడి కనికిరెడ్డి, కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డి, కర్రి సుబ్బారెడ్డి, నందం వీర వెంకట సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కంకటాల వెంకటరత్నం (నాని), బిజెపి నాయకులు రామకృష్ణారెడ్డి, మన్యం పర్వత వర్ధనరావు, ఎమ్‌పిటిసిలు కొండేపూడి రామకృష్ణ, బొక్కా ప్రసాద్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న ఎం.పి ముత్తంశెట్టి శ్రీనివాస్



సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ శనివారం అప్పన్న ను దర్శించుకున్నారు. మందుగా ఆలయ అర్చకస్వాములు పూర్ణకుంభ స్వాగతం పలకగా అనంతరం అంతరాలయంలో ప్రెత్యేకపూజలు అనంతరం కప్పస్తంబ ఆలింగనం పిదప బేడామండపం లో అర్చక స్వాములు ఆశీర్వచనం పిదప దేవస్థాన సిబ్బంది స్వామి వారి ప్రసాదం అందజేసినారు. వీరి వెంట స్థానిక టిడిపి నాయకులు కో ఆప్ బ్యాంకు ప్రెసిడెంటు కర్రి అప్పలస్వామి,సేనాపతి శంకర్ రావు ,గుసిడి శంకరరావు,అ అప్పారావు తదితర నాయకులు వారి వెంట వచ్చారు.



స్వర్గీయ నందమూరి తారక రామారావు 22వ వర్థంతి సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాత కార్యాలయం, ఎంవీపీ కాలనీ సెక్టార్-4లో నాయీ బ్రాహ్మణులకు పనిముట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోతనరెడ్డి, కాళ్ళ శంకరరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దర్గాపై దాడి

## ముస్లింల మనోభావాలకు భంగం అధికారుల నిర్లక్ష్యం



పెద్దాపురంః పాలకులు ముస్లింల మనోభావాలను చిన్నచూపు చూస్తున్నారని, వారి మనోభావాలను గౌరవించడం లేదని, పెద్దాపురంలోని ముస్లిం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సామర్లకోట - పెద్దాపురం ప్రదాన రహదారి ప్రక్కనగల మస్తాన్ షా ఖాదిర్, వలీబాబా దర్గాను శనివారం ఉదయం జేసీబీతో కూల్చివేయడంతో పట్టణంలో ఒక్కసారిగా ముస్లింలు ఏకమై రాస్తారోకో నిర్వహించారు. రోడ్ల వెడల్పు పేరుతో దర్గాను తొలగించడం తగదని, ఇది తమ మనోభావాలకు దెబ్బ తగిలే విధంగా ఉందని, నిరసన తెలుపుతూ రాస్తారోకో, ధర్నా చేశారు. శనివారం పెద్దాపురం పట్టణంలో ఉర్సు మహెూత్సవం ఉందని, దానికి ముస్లింలందరూ తప్పక వెళతారని, దీనిని అవకాశంగా తీసుకుని దర్గాను తొలగించడం జరిగిందని, ఇది ముస్లింలకు తీరని అన్యాయమని ముస్లిం పెద్దలు మహిళలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్గాను పూర్వం వలె నిర్మించాలని, అంతవరకు ధర్నాను కొనసాగిస్తామని అన్నారు. పోలీసులు సీఐ వీరయ్య గౌడ్, ఎస్ఐ కృష్ణప్రసాద్‌లు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా కట్టుదిట్టం చేశారు. శాంతిభద్రతలను కాపాడి ప్రజా జీవనానికి అంతరాయం లేకుండా చేశారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు. ఈ ధర్నా, రాస్తారోకోలో సయ్యద్ అబ్దిల్ కలామ్ (జానీ), మహ్మద్ మదీనా అలీ, మహ్మద్ హుసేన్ అలీ, షేక్ బసీర్, ఎం.డీ గౌస్, సుభానీ, దర్గా కమిటీ ప్రెసిడెంట్ ఎస్.కె. బషీర్, అధిక సంఖ్యలో ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణలో శ్రీకిరణ్ సేవలు భేష్ : మేయర్ పావని

### 25 సంవత్సరాలలో 28లక్షల మందికి చికిత్సలు



కాకినాడ : అంధత్వ నివారణలో శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి చేస్తున్నకృషి భేష్అని కాకినాడ నగర మేయర్ సుంకర పావనితిరుమలకుమార్ పేర్కొన్నారు. శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి రజతోత్సవం సందర్భంగా కాకినాడ నగరంలో గల బ్రాంచ్‌లోఏర్పటు చేసిన ఉచితకంటి వైద్య శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.చంద్రశేఖరరావు చేస్తున్న విద్య,వైద్య,ఆత్యాత్మిక సేవలు ఎనలేనివన్నారు.పెనుమర్తి గ్రామంలో గత 25 సంవత్సరాలలో క్రితం శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి స్థాపించిన నాటినుండి నేటివరకు 28లక్షల మందికి చికిత్సలుచేసి..2.5లక్షల మందికి శస్త్ర చికిత్సల ద్వారా చూపు నివ్వడం సామాన్య విషయం కాదన్నారు.ప్రభుత్వ సహాయ సహకారాలు లేకుండా ఒకస్వచ్ఛంద సంస్థ నాలుగు జిల్లాలలో ఇటువంటి సేవలు అందిస్తూ 2001,2002లో 17 వేలకుపైగా శస్త్రచికిత్సలు నిర్వహించి అంధులకు చూపుప్రసాదించి బెస్ట్ ఎన్.జి.ఒ పురస్కారాలను అందుకొన్న ఏకైక కంటి ఆసుపత్రి శ్రీకిరణ్ అన్నారు.నిరుపేదల జీవితాల్లో అనందకిరణాలు నింపుతున్న చంద్రశేఖర్ సేవలు దినదిన ప్రవర్ధమానంగా వెలగాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో 5డివిజన్ కార్పొరేటర్ సుజాత ,శ్రీకిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విశాఖపట్నం వన్‌టౌన్ ఏరియా బురుజుపేటలో గల శ్రీ భావన రుషి దేవాలయ కమిటీ మరియు శ్రీ పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి హెూమాన్ని చేశారు. ముఖ్య అతిధిగా దశరథరామయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి. రాజశేఖర్, కె. రాజకుమార్, ప్రకాష్, రాము, భద్రరావు, ఆదిరాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రయాణం మొదలైంది



నాగచైతన్య కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో మొదలైంది. అను ఇమ్మాన్యుయేల్ కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమ్యకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి శైలజారెడ్డి అల్లుడు అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా రెగ్యులర్ షూటింగ్‌కు సంబంధించిన ఫొటోలను దర్శకుడు మారుతి ట్విట్టర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. కొత్త ప్రయాణం మొదలైంది. మీ అందరి ఆశీస్సులు కావాలి అని ట్విట్ చేశారు. వెన్నెల కిషోర్, కల్యాణి నటరాజన్, శరణ్య, పృథ్వీ, రఘుబాబు, రాహుల్ రామకృష్ణ తదితరుల నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: నిజార్ షఫీ, సంగీతం: గోపీసుందర్, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, సమర్పణ: పీడీవీ ప్రసాద్, కథ, దర్శకత్వం: మారుతి.

# రైలు కిందపడతానే కానీ, మళ్లీ నీ దగ్గరికి రానన్నా నటి ఖుష్బూ



బాలనటిగా గుర్తింపు తెచ్చుకుని.. ఒకప్పుడు అగ్ర కథానాయికగా రాణించిన సీనియర్ నటి ఖుష్బూ. ఆమె తన ఏడేళ్ల వయసు నుంచే సినిమాల్లో నటించడం మొదలు పెట్టారు. వైవిధ్యమైన పాత్రలు పోషించి ఎనలేని అభిమానుల్ని సంపాదించుకున్నారు. తమిళనాడులో ఆమె కోసం గుడి కూడా కట్టారు. వృత్తిపరంగానే కాదు వ్యక్తిగతంగా కూడా ఆమె చాలా ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్నారు. 16 ఏళ్ల ప్రాయంలో ఖుష్బూ తన తండ్రి ఇంటి నుంచి తల్లిని, సోదరుడ్ని తీసుకుని బయటకి వచ్చేశారు.ఈ విషయాన్ని ఆమె ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో గుర్తు చేసుకున్నారు. తన తండ్రి విచక్షణ లేని వ్యక్తని చెప్పారు. నేను చిన్న వయసులోనే రెబెల్ అయిపోయా, మా నాన్నకు ఎదురుతిరిగా. కుటుంబం నుంచి మా అమ్మను, సోదరుడ్ని తీసుకుని వచ్చేశా. ఎందుకంటే.. ఆయన మహిళలను కించపరిచేలా మాట్లాడిన తీరు నాకు నచ్చలేదు. ఆయన అసభ్యంగా దూషించే భర్త అని చెప్పారు. నాకు ఇంకా ఆ రోజు గుర్తుంది, అది 1986 సెప్టెంబరు 12. నువ్వు పాక్కుంటూ వెళ్లి బిక్షాటన చేసి, డబ్బు తీసుకురా అని ఆ రోజు మా నాన్న నాతో అన్నాడు. నా సోదరుడ్ని, అమ్మను చంపేసి.. నేనూ రైలు కిందపడిపోతానే కానీ మళ్లీ నీ దగ్గరికి తిరిగి రాను అని మా నాన్నతో చెప్పి వచ్చేశా..

అప్పటి నుంచి మా నాన్నను చూడాలని ఏ రోజూ అనుకోలేదు, చూడను కూడా అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# చిత్రభాను

## 'ఆచారి అమెరికా యాత్ర' ట్రైలర్ విడుదల
## వాడ్ని చంపైనా ఇండియా వెళదాం



మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం ఆచారి అమెరికా యాత్ర. నవ్వుల యాత్ర ప్రారంభం అనేది ఉపశీర్షిక. జి నాగేశ్వరరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రగ్యా జైశ్వాల్ కథానాయిక. బ్రహ్మానందం ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అనూప్ సింగ్ ఠాకూర్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను శనివారం విడుదల చేశారు. దీన్ని విష్ణు సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.

సరదా సన్నివేశాలతో ఈ ట్రైలర్‌ను రూపొందించారు. విష్ణు తన ప్రేయసి కోసం అమెరికా వెళ్తారు. ఆయన ఒకరే వెళ్ళకుండా మాయమాటలు చెప్పి బ్రహ్మానందం, మిగిలిన పండితుల బృందాన్ని కూడా తీసుకెళ్తారు. అక్కడ వీరంతా ఎదుర్కొన్న సంఘటనలను వినోదంతో చూపించారు. ప్రాణాలతో ఇండియాకు వెళ్తామా? అని బ్రహ్మానందం భయపడుతూ ప్రశ్నిస్తే.. వాడ్ని చంపైనా ఇండియా వెళ్దాం అని విష్ణు ఆయనకు ధైర్యం చెబుతూ కనిపించారు. రిపబ్లిక్‌డే సందర్భంగా జనవరి 26న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. పద్మజ పిక్చర్స్ పతాకంపై కీర్తి చౌదరి, కిట్టు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు.

## చెర్రీకి అన్నగా ఐష్ హీరో



జీన్స్ సినిమాలో ప్రియా ప్రియా చంపొద్దే అంటూ అందాల భామ ఐశ్వర్యారాయ్‌తో రొమాన్స్ చేసిన ప్రశాంత్ గుర్తున్నాడు కదా.. ఇప్పుడు ఈ హీరో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌కు అన్నగా నటించబోతున్నాడు. బోయపాటి శ్రీను - చెర్రీ కాంబోలో సినిమా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సినిమాలోనే ప్రశాంత్ చెర్రీకి అన్నగా కనిపించనున్నాడు. డీవీవీ దానయ్య నిర్మాణ సారథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చుతున్నాడు. చెర్రీ సరసన కైరా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది.

మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కనుండటంతో ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీగా అంచనాలున్నాయి.


# చెప్పుతో కొడతానన్నా కన్నడ నటి శృతి



హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ అనే తేడా లేకుండా అన్ని సినీ పరిశ్రమల్లోనూ మహిళలపై లైంగిక వేధింపులు సర్వ సాధారణమైపోయాయి. ఇంతకుముందు వీటి గురించి మాట్లాడడానికి ఇష్టపడని హీరోయిన్లు ఇప్పుడిప్పుడే నోరు విప్పుతున్నారు. ఇటీవలి కాలంలో చాలా మంది హీరోయిన్లు కాస్టింగ్ కౌచ్ గురించి బయటపెడుతున్నారు. తాజాగా కన్నడ నటి శృతి హరిహరణ్ ఓ తమిళ నిర్మాత నుంచి ఎదుర్కున్న లైంగిక వేధింపుల గురించి మాట్లాడింది.

నేను నటించిన ఓ కన్నడ సినిమా హక్కులను ఓ ప్రముఖ తమిళ నిర్మాత కొన్నారు. తమిళ సినిమాలోనూ నన్నే హీరోయిన్‌గా తీసుకుంటామన్నారు. అయితే ఆయన ఓ షరతు పెట్టారు. ఈ సినిమాకు మొత్తం ఐదుగురు నిర్మాతలం. మాకు అవసరమైనపుడు నిన్ను మా మధ్య ఎక్స్‌చేంజ్ చేసుకుంటాం. ఓకేనా అని అడిగారు. వెంటనే కాలి చెప్పు తీసి ఆ నిర్మాతకు చూపించా. అప్పట్నుంచి తమిళ చిత్ర పరిశ్రమలో నాపై దుష్ప్రచారం మొదలైంది. అందుకే నాకు అవకాశాలు తగ్గిపోయాయని శృతి చెప్పింది.

# 2.0 అక్కడ బాహుబలి-2ని దాటింది!




బాహుబలి-2 సెట్ చేసిన రికార్డులను చెరిపేస్తుంది.. అంచనాలు కలిగిన సినిమా 2.0. రజనీకాంత్-శంకర్ కాంబోలో వచ్చిన సూపర్ హిట్ సినిమా రోబోకు సీక్వెల్ గా వస్తున్న ఈ సినిమా అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందుతోందని వేరే చెప్పనక్కర్లేదు. ఈ సినిమాపై అంచనాలు కూడా అందుకు తగట్టుగానే ఉన్నాయి. అలాగే ప్రీ రిలీజ్ బిజినెస్ లో కూడా ఈ సినిమా బారీ నంబర్లను పలుకుతోందని సమాచారం.

ఇలా ఈ సినిమా బాహుబలి-2 రికార్డ్స్ కు ఎర్త్ పెడుతున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా రోబో-2 మలయాళ డిస్ట్రిబ్యూషన్ హక్కులకు సంబంధించి ఈ మాట వినిపిస్తోంది. ఈ సినిమా మలయాళం డబ్బింగ్ హక్కులను ఏకంగా పదహారు కోట్ల రూపాయలకు అమ్మారని సమాచారం. తెలుగు, తమిళ భాషలతో పోలిస్తే చిన్నది అయిన మలయాళీ మార్కెట్ లో ఒక అనువాద సినిమా ఈ రేంజ్ లో అమ్ముడు పోవడం ఇదే తొలి సారి.

ఇంతకు ముందు ఈ రికార్డు బాహుబలి-2 పేరు మీద ఉండేది. బాహుబలి సూపర్ హిట్ అనంతరం బాహుబలి-2 సినిమా విడుదల హక్కులు కేరళలో పదిన్నర కోట్ల రూపాయలు పలికాయి. ఆ రికార్డును అధిగమిస్తూ 2.0 సినిమా పదహారు కోట్ల రూపాయల ధర పలికింది. తద్వారా బాహుబలి-2 సెట్ చేసిన ఒక రికార్డును రజనీకాంత్-శంకర్ ల సినిమా అధిగమించింది.

# సూర్య హైట్‌పై యాంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు



ఓ తమిళ మ్యూజిక్ చానెల్ యాంకర్లు అత్యుత్సాహంతో హీరో సూర్యపై చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తమిళనాడులో దుమారం రేపుతున్నాయి. వెంటనే ఆ చానెల్ యాజమాన్యం క్షమాపణలు చెప్పాలంటూ సూర్య అభిమానులు ఆ చానెల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్నారు. యాంకర్లు చేసిన వ్యాఖ్యలపై హీరో విశాల్ కూడా తీవ్రంగా స్పందించాడు. సన్ మ్యూజిక్ యాంకర్లు సంగీత, నివేదితా లైవ్ కార్యక్రమంలో హీరో సూర్య త్వరలో చేయనున్న సినిమా విశేషాలు చెబుతూ ఆయన హైట్ మీద కామెంట్స్ చేశారు. సూర్య తర్వాతి చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అమితాబ్ బచ్చన్ నటిస్తున్నాడని చెప్పారు. అంతటితో ఆగకుండా.. సింగం సినిమాలో అనుష్కతో నటించేందుకు హీల్స్ వేసుకున్న సూర్య, అమితాబ్‌తో నటించాలంటే స్టూల్ వేసుకోవల్సిందేనని వ్యాఖ్యా నించారు. దీనిపై విశాల్ స్పందిస్తూ.. ఇది హాస్యమా? ఖచ్చితంగా కాదు. నవ్వించాలనే ప్రయత్నంలో ఎంతగా దిగజారిపోతున్నారు? కనీస విచక్షణ కూడా ఉండటం లేదు అని ట్వీట్ చేశాడు. అయితే, సూర్య తాజా చిత్రం గ్యాంగ్‌లో తన హైట్ గురించి ఓ డైలాగ్ చెప్పాడు. ప్రతి నాయకుడితో మాట్లాడుతూ..

ఎంత ఎత్తు ఎదిగామా అనేది ముఖ్యం కాదు. ఎంత ఎత్తుకు ఎదిగాం అన్నదే ముఖ్యం అని చెబుతాడు. అయితే, యాంకర్లు చేసిన కామెంట్స్‌పై సూర్య ఇంకా స్పందించలేదు.

# సంక్రాంతి సినిమాల్లో అది ఒక్కటే సేఫ్!

భారీ సినిమాలతో మొదలైన ఈ ఏడాది.. బాక్సాఫీస్ వద్ద చాలా బ్యాడ్ గా ప్రారంభం అయ్యింది. అత్యంత భారీ అంచనాలతో, భారీ ప్రీ రిలీజ్ మార్కెట్ తో విడుదల అయిన సినిమాలు.. అంచనాలను అందుకోలేకపోయాయి, బాక్సాఫీస్ వద్ద ఈ సినిమాలు ప్రీలీజ్ మార్కెట్ కు తగిన కలెక్షన్లను అందుకోలేకపోయాయి. ఈ ఏడాది సంక్రాంతికి ప్రధానంగా నాలుగు సినిమాలు విడుదల అయ్యాయి.

వాస్తవానికి సంక్రాంతికి మరిన్ని సినిమాలు విడుదల కావాల్సింది. అయితే.. అజ్ఞాత్వాసి సినిమాకు భయపడి చాలా సినిమాలు విడుదలను వాయిదా వేసుకున్నాయి. అలా అన్ని సినిమాలనూ బెదరగొట్టిన అజ్ఞాత్వాసి .. తను మాత్రం సత్తా చూపించలేకపోయింది. తొలి షో దగ్గర నుంచినే డివైడ్ టాక్ తో ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. 135 కోట్ల రూపాయల ప్రీ రిలీజ్ మార్కెట్ ను చేసిన ఈ సినిమా డిస్ట్రిబ్యూటర్లకు కనీసం నలభై శాతం లాస్ లను మిగిల్చిందని సమాచారం. ఇంత భారీ సినిమా నలభై శాతం నష్టాలను మిగల్చడం అంటే.. అవి కూడా భారీగానే ఉన్నట్టుగా లెక్క.

ఇక గత ఏడాది సంక్రాంతికి వచ్చిన చిన్న సినిమా శతమానంభవతి సంచలన




విజయం సాధించడంతో.. ఈ ఏడాది కూడా అలాంటి అవకాశం ఉంటుందని రంగులరాట్నం వచ్చింది. అయితే.. ఇది ఏ మాత్రం మెప్పించలేకపోయింది. చిన్న బడ్జెట్ సినిమానే అయినా.. రికవరీలను సాధించలేక చతికిలపడింది ఈ సినిమా.

గ్యాంగ్ పరిస్థితి కూడా ఇంతే. అయితే ఇది అనువాద సినిమా కాబట్టి..మరీ భారీ ప్రీ రిలీజ్ మార్కెట్ లేదు కాబట్టి.. ఎంతో కొంత పాజిటివ్ టాక్ ను పొందింది కాబట్టి.. స్వయంగా సూర్య రంగంలోకి దిగి ప్రచారాన్ని చేసుకోవడంతో.. కొంతలో కొంత బెటర్. అయితే కమర్షియల్ గా కానీ, క్రిటిక్స్ నుంచి కానీ హిట్ అనిపించుకోలేకపోయింది ఈ సినిమా.

ఇలాంటి 2018 సంక్రాంతి సీజన్లలో ఏదైనా సినిమా కమర్షియల్ గా బయటపడింది అంటే అది జై సింహా మాత్రమే అని చెప్పాలి. ప్రీ రిలీజ్ మార్కెట్ భారీ స్థాయిలో లేకపోవడం, బడ్జెట్ కూడా అత్యంత భారీ కాకపోవడంతో ఇది బయటపడింది.

శాటిలైట్, డిజిటల్ రైట్స్, బాక్సాఫీస్ వసూళ్లను కూడితే ఈ సినిమా నష్టాలేవీ ఎదుర్కొనట్టే. మిగిలిన వాటికి మాత్రం నష్టాలు తప్పలేదు. ఈ లెక్క ప్రకారం.. ఈ ఏడాది సంక్రాంతి సినిమాల్లో సేఫ్ జై సైంహా మాత్రమే!

## వరుణ్ బజాజ్

# కొత్త డిస్కవర్ మోడల్స్ ఆవిష్కరణ



విశాఖ సిటీః బజాజ్ ఆటో వారి రెండు సరికొత్త డిస్కవర్ మోడల్స్ ఆవిష్కరణ కార్యక్రమం బజాజ్ ఆథరైజ్డ్ డీలర్ వరుణ్ బజాజ్ సిరిపురం షోరూంలో శనివారం ఘనంగా ప్రారంభించబడింది. వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్ కొత్త డిస్కవర్ బైక్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభు కిషోర్ మాట్లాడుతూ అత్యంత విజయవంతమైన కస్టమర్ల ఆదరణ పొందిన డిస్కవర్, పల్సర్ తదితర మోడళ్లలో సరికొత్త రూపు, సదుపాయాలతో ఇప్పటికే మార్కెట్‌లోకి 10 రకాల బైక్‌లను ప్రవేశపెట్టామని, ఇప్పుడు డిస్కవర్ విభాగంగో 110 సీసీ ప్రీమియం ఎగ్జిక్యూటివ్ మోడల్‌ను మరియు మెరుగులు దిద్దిన 125 సీసీ బైక్‌లను శనివారం విడుదల చేయడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. డిస్కవర్ బైక్‌లలో తొలిసారిగా డే రన్నింగ్ లైట్లు (ఎల్ఇడి డిఎల్ఆర్) మరియు 18 శాతం, ఎక్కువ పొడవైన సస్పెన్షన్‌లను అమర్చడం జరిగిందని తెలిపారు. కొత్త హంగులతో డామినర్, ఎవెంజర్ 220 క్రూజ్, 220 స్ట్రీట్ 2018 ఎడిషన్ మోడల్స్‌లో కూడా లభిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ బజాజ్ సీఈఓ శ్రీనివాస్, కస్టమర్లు, మరియు వరుణ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ బజాజ్ సిఇఓ, శ్రీనివాస్, కస్టమర్లు మరియు వరుణ్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఒత్తిడిలేకుండా

# సమన్వయంతో పనిచేద్దాం

- నిష్పక్షపాతంగా కేసులు దర్యాప్తుచేయాలి - అసాంఘిక శక్తులను ఉపేక్షించవద్దు
- ఎయిర్‌పోర్ట్ జోన్ సిఐ మళ్ల శేషు



విశాఖ క్రైంః శాంతి భద్రతల పరిరక్షణలో, కేసుల దర్యాప్తులో సిబ్బంది ఒత్తిడికి గురికాకుండా సమన్వయంతో పని చేసిననాడే ప్రగతి సాధించగలుగుతామని ఎయిర్‌పోర్ట్ జోన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన మళ్ల శేషు సిబ్బందికి సూచించారు. శనివారం ఎయిర్‌పోర్ట్ జోన్ సిఐగా ఆయన స్టేషన్‌కు వచ్చి, బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా వచ్చిన సీఐకు సిబ్బంది గౌరవ వందనం చేశారు. అనంతరం సీఐ శేషు మాట్లాడుతూ తన సిబ్బందికి ఎటువంటి ఒత్తిడులు లేకుండా దర్యాప్తులు చేయాలని తాను మీకు అప్పగించిన పనుల్లో ఎటువంటి వివాదాలు లేకుండా దర్యాప్తు చేయాలని, అందుకు నా పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని సిఐ మళ్ల శేషు అన్నారు. ఎయిర్‌పోర్ట్ జోన్ సర్కిల్ పరిధిలో గతంలో తాను ట్రాఫిక్ సీఐగా పని చేశానని, పరిధి మొత్తం తనకు అవగాహన ఉందని ఆయన అన్నారు. ఎయిర్‌పోర్ట్ జోన్‌లో విఐపిల తాకిడి ఎక్కువగా ఉంటుందని, అందువలన సిబ్బంది విఐపిల గౌరవానికి ఏవిధంగానూ ఆటంకం కలగకుండా వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ముఖ్యంగా ఈ జోన్‌లో పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు ఉన్నందువలన పర్యాటకులకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మాధవధార మార్గ మధ్యంలో భక్తులకు ఇబ్బందులకు గురిచేస్తూ మద్యం సేవించినా, బహిరంగంగా పొగతాగినా, అసాంఘిక కార్యక్రమాలకు ప్రేరేపించినా అటువంటి వారిపై నిష్పక్షపాతంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పరిధిలో ఉన్న అనుమానిత వ్యక్తులపై నిఘా సారించి వారికి ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని సిఐ మళ్ల శేషు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు జె. సురష్, నాగేశ్వరరావు, ఎస్. నరసింహరాజు పాల్గొన్నారు.

# సిఐ ప్రభాకర్‌కు ఘన సన్మానం

## మాధవధార పూర్వవిద్యార్థుల స్వర్ణోత్సవాలు

మాధవధార : మాధవధార పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవముల కమిటీ చైర్మన్ సనపల బంగారురాజు, మాధవధార గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎయిర్ పోర్టు పోలిస్ స్టేషన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.వి. ప్రభాకర్ పద్మనాభం పోలిస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్ళిన సందర్భంగా మాధవధారలో గల పూర్వ విద్యార్థుల ప్రధాన కార్యాలయంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సముల కమిటి చైర్మన్ సనపల బంగారురాజు మాట్లాడుతూ మాధవధారలో గల మాధస్వామి దేవాలయం అవరణలో ఎటువంటి అ సాంఘీక కార్యకలాపాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా సిఐ ఎన్‌వి ప్రభాకర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో తనను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సనపల పాండురంగారావు, పూజారి ఉదయ్ కుమార్, గొండు అచ్చుత రావు, కర్రి రాజేష్, పేడాడ సత్యనారాయణ, పప్పల రామచంద్ర రావు, నంబాళ్ళ మాధవ రావు, పప్పల వరహ నరసింహం, పైడి ప్రతాప్, పేడాడ పాండు రంగారవు, పొన్నాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# ఒక ఓవర్లో 37 పరుగులు

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా ఆటగాడు జేపీ డుమిని క్రికెట్లో సంచలనం నమోదు చేశాడు. ఒకే ఓవర్లో 37 పరుగులు సాధించి ఆశ్చర్యపరిచాడు. వన్డే కప్ టోర్నీ పేరిట జరుగుతోన్న ఓ స్థానిక టోర్నీలో డుమిని ఈ ఘనత సాధించాడు. ఈ టోర్నీలో డుమిని కేప్ కోబ్రాస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. టోర్నీలో భాగంగా జరిగిన కేప్ కోబ్రాస్-నైట్స్ మధ్య మ్యాచ్ నిర్వహించారు.

తొలుత బ్యాటింగ్ చేసిన నైట్స్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 239 పరుగులు చేసింది. 240 పరుగుల విజయ లక్ష్యంతో కోబ్రాస్ బరిలోకి దిగింది. వికెట్లు కాపాడుకుంటూ కోబ్రాస్ బ్యాటింగ్ కొనసాగిస్తుంది. 36 ఓవర్లకు కోబ్రాస్ స్కోరు రెండు వికెట్ల నష్టానికి 208 పరుగులు. అప్పటి వరకు డుమిని చేసిన పరుగులు 30 బంతుల్లో 34 పరుగులు. 37వ ఓవర్‌లో ఎడ్డీ లీ వేసిన తొలి నాలుగు బంతులను డుమినీ సిక్సర్లగా మలిచాడు. ఆ తర్వాత ఐదో బంతికి రెండు పరుగులు చేశాడు. ఆరో బంతి నోబాల్. అది కాస్త ఫోర్. నోబాల్ కారణంగా మరో బంతి వేయాల్సి వచ్చింది. చివరి బంతిని డుమినీ మరోసారి సిక్స్ బాదాడు. దీంతో మొత్తం ఒకే ఓవర్లో 37 పరుగులు వచ్చాయి. అంతేకాదండోయ్ ఈ ఓవర్‌తో మ్యాచ్ కూడా అయిపోయింది. 8 వికెట్ల తేడాతో డుమిని జట్టు విజయం సాధించింది.

మ్యాచ్ అనంతరం డుమిని మాట్లాడుతూ.. ప్రతి సారి ఇలా ఆడాలంటే కుదరదు. మా జట్టుకు బోనస్ పాయింట్ కావాలంటే చాలా తేడాతో విజయం సాధించాలి. అది సాధించాలంటే నాలుగు ఓవర్లలో 35 పరుగులు చేయాలి. ఇదంతా దృష్టిలో పెట్టుకుని ఎడ్డీ లీ వేసిన బంతుల్ని ఎదుర్కోవాలనుకున్నాను. మొదటి రెండు బంతుల్ని సిక్స్‌లుగా మలిచాను.

# అంధుల క్రికెట్ ప్రపంచకప్ విజేత భారత్

## ఫైనల్లో పాక్‌పై అద్వితీయ విజయం




షార్జా: డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ అంధుల ప్రపంచకప్ విజేతగా అవతరించింది. ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ నిర్దేశించిన 308 పరుగుల లక్ష్యాన్ని రెండు వికెట్ల తేడాతో ఛేదించింది. ఛేదనలో సునిల్ 93, తెలుగువాడు, సారథి అజయ్ రెడ్డి 62 పరుగులు చేశారు. భారత్‌కు శుభారంభం దక్కడంతో 15 ఓవర్లకు వికెట్ నష్టపోయి 111 పరుగులతో నిలిచింది. ఐతే వెంటవెంటనే రెండు వికెట్లు చేజార్చుకోవడంతో 16 ఓవర్లు ముగిసే సరికి 116/3తో నిలిచింది.


ఈ క్రమంలో సునిల్ (93), సారథి అజయ్ రెడ్డి (62) ఇన్నింగ్స్ భారాన్ని తమపై వేసుకుని పరుగులు సాధించారు. దీంతో 25 ఓవర్లకు భారత్ 190/3తో నిలిచింది. వీరిద్దరూ ఔట్ కావడంతో ఆట ఉత్కంఠకరంగా మారింది. టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందా లేదా అని సందేహం కలిగించింది. 35 ఓవర్లకు 271/4తో నిలిచింది. ఆ తర్వాత మిడిల్‌ఆర్డర్, టెయిలెండర్లు పోరాడి 38.2 ఓవర్లకే విజయం అందించారు.

అంతకు ముందు బాదర్ మునిర్ అర్ధశతకం, రియాసత్ ఖాన్ 48, సారథి నిసార్ అలీ 47 రాణించడంతో నిర్ణీత 40 ఓవర్లకు 308 పరుగులు చేసింది. పాక్ 27 ఓవర్లు ముగిసిన తర్వాత ఐదు వికెట్ల నష్టంతో 200 పరుగుల మైలురాయిని అధిగమించింది. డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ 13న జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో పాక్‌ను చిత్తుచేసిన సంగతి తెలిసిందే.

# మా మొదటి ఆప్షన్ అశ్వినే

చెన్నై: ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్న మినీ క్రికెట్ సమరం ఐపీఎల్ కోసం ఇప్పటికే ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే జట్టులో కొనసాగే సభ్యుల గురించి ప్రకటించిన ఫ్రాంచైజీలు త్వరలో జరిగే వేలంలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు రెడీ అవుతున్నాయి. రెండేళ్ల నిషేధం తర్వాత రెండుసార్లు టైటిల్ విజేత చెన్నై సూపర్‌కింగ్స్ ఈ ఐపీఎల్‌లో తిరిగి పాల్గొంటోంది. ఇప్పటికే ధోని, రవీంద్ర జడేజా, సురేష్ రైనాలను తమ జట్టులో అట్టిపెట్టుకుంటున్నాట్లు సీఎస్‌కే ప్రకటించింది. తాజాగా నిర్వహించిన ఓ మీటింగ్‌లో ఈ ఏడాది తమ జట్టు మరింత పటిష్టంగా ఉంటుందని కెప్టెన్ ధోని అన్నాడు.

# నేనొస్తున్నా..
# ఆశీర్వదించండి : పవన్



హైదరాబాద్: ప్రముఖ సినీనటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయ యాత్ర త్వరలో ప్రారంభం కానుంది. తన రాజకీయ యాత్రను జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభించనున్నట్టు పవన్ కల్యాణ్ శనివారం రాత్రి ప్రకటించారు. 2009 ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న సమయంలో సంభవించిన పెను ప్రమాదం నుంచి తాను ఇక్కడే బయటపడటం, తమ కుటుంబ ఇలవేల్పు ఆంజనేయస్వామి కావడంతో తన రాజకీయ అప్రతిహత యాత్రను కొండగట్టు నుంచి ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్టు వివరించారు. సర్వమత ప్రార్థనల అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల ఆశీస్సుల కోసం బయల్దేరనున్నారు. ప్రజా సమస్యలను అధ్యయనం చేసి వాటిని అవగాహన చేసుకొనేందుకు ఈ యాత్ర ద్వారా వస్తోన్న తనను ఆశీర్వదించాలని పవన్ కోరారు. తన రాజకీయ యాత్ర వివరాలను, ప్రణాళికలను కొండగట్టులోనే ప్రకటించనున్నట్టు ట్విటర్‌లో పేర్కొన్నారు. ఈ ట్వీట్‌తో పాటు పవన్ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ ఫొటోను కూడా పోస్ట్ చేశారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com



గ్రేటర్ విశాఖ 29వ వార్డు నేతాజీనగర్‌లో శిథిల గృహాలను పరిశీలించి పాదయాత్ర చేపట్టిన దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్. పీడీ శ్రీనివాస్, ఏపీడీ నాగమణి, డీఈలు, ఈఈలు, వార్డు నాయకులు బర్రి కోదండం, దాసన సత్యనారాయణ, రాజేశ్వరరావు, వాసుపల్లి రాంకుమార్, అయితా మాణిక్యం, సత్యవతి, అప్పన్న తదితరులు ఉన్నారు.

## వచ్చే నెల 15 నాటికి మరుగుదొడ్ల లక్ష్యాలు పూర్తి

రావికమతం : మరుగుదొడ్ల లక్ష్యాలను వచ్చే నెల 15వ తేదీకి పూర్తి చేస్తామని రావికమతం ఎంపిడిఒ జయప్రకాశరావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 24 పంచాయతీల్లో 10,242 మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యం కాగా కొత్తకోటలో 922 నిర్మించాల్సి ఉందన్నారు.

480 వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా 293 ఇంకా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. గ్రామ కంఠం స్థలాలను గుర్తించి వాటిలో కల్యాణ మండపాలు, కమ్యూనిటీ హాలు నిర్మించాలని తీర్మానం చేశామన్నారు.

ఇప్పటికై ఈ విషయాలపై కొత్తకోట పంచాయతీ పాలకవర్గ వార్షిక సమావేశం నిర్వహించి చర్చించినట్లు ఆయన తెలిపారు.

## 40 వేల క్రెడిట్ కార్డుల వివరాలు చోరీ !

న్యూఢిల్లీ: వన్‌ప్లస్ వెబ్‌సైట్‌లో కొనుగోలు చేసిన వారి క్రెడిట్ కార్డు వివరాలు చోరీ అయ్యాయంటూ.. ఇటీవల ఆ సంస్థపై కొన్ని ఆరోపణలు వచ్చాయి.

గత మూడు నెలల్లోనే ఈ ఘటనలు జరిగాయని కొంతమంది వినియోగదారులు ఫిర్యాదులు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన వన్‌ప్లస్ సంస్థ.. కార్డు వివరాల చోరీ నిజమని తేల్చింది. 40 వేలకుపైగా క్రెడిట్ కార్డుల వివరాలు తస్కరణకు గురైనట్లు తెలిపింది. వన్‌ప్లస్ వెబ్‌సైట్‌లోకి ప్రమాదకర కోడ్‌ను ఇంజెక్ట్ చేయడం వల్ల ఈ సమస్య తలెత్తినట్లు స్పష్టం చేసింది. తమ సిస్టమ్స్ హ్యాక్ అయినప్పుడు పేమెంట్ పేజీలోకి ఆ కోడ్ తెలియకుండా చేరింది. దీంతో పేమెంట్ పేజీలో నమోదు చేసిన డేటా హ్యాకర్ల చేతికి చేరింది.

గతేడాది నవంబరు ద్వితీయార్థం నుంచి ఈ ఏడాది జనవరి 11వరకు వన్‌ప్లస్ వెబ్‌సైట్‌లో కొనుగోళ్లు జరిపిన వారి కార్డు సమాచారమే తస్కరణ గురైంది. వెబ్‌సైట్‌లో ముందుగా వివరాలు సేవ్ చేసుకున్న కార్డులు, పేపాల్ సర్వీసు ద్వారా డబ్బులు చెల్లించినవారి కార్డు వివరాలకు మాత్రం ఎలాంటి ఇబ్బందీ లేదు. కొత్తగా కార్డు వివరాలు ఇచ్చి చెల్లింపులు చేసిన వారికి మాత్రమే ఇబ్బంది కలిగిందని వన్‌ప్లస్ ప్రతినిధులు అంటున్నారు. కార్డు వివరాల చోరీతో ఇబ్బందిపడ్డ వినియోగదారులతో తమ ప్రతినిధులు చర్చలు జరుపుతున్నారని వన్‌ప్లస్ ప్రతినిధి తెలిపారు.

కాబట్టి గతేడాది నవంబరు నుంచి ఈ ఏడాది జనవరి 11 వరకు వన్‌ప్లస్‌లో కొనుగోళ్లకు ఉపయోగించిన క్రెడిట్ కార్డులను రద్దు చేసుకొని కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకుంటే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## పొదుపుతో ఆర్థిక క్రమశిక్షణ

కొయ్యూరు : ప్రతీ ఒక్కరూ పొదుపు చేయడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుందని గ్రామీణ వికాస బ్యాంక్ కొయ్యూరు శాఖ మేనేజర్ రవిశంకర్ చెప్పారు. మంప పంచాయతీ పైడిపనుకుల, తుమ్మలబంద గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ ఒకటికి మించి ఖాతాలు ఉన్న వారు అదనంగా ఉన్న ఖాతాలను రద్దు చేసుకోవాలని సూచించారు. ఖాతాలకు తప్పనిసరిగా ఆధార్ నంబరును అనుసంధానం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అవాసయోజనా పింఛను పథకం ప్రవేశపెట్టిందన్నారు. బ్యాంకు మిత్ర సేవలను వినియోగించుకోవాలన్నారు. సర్పంచ్ రాజుబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పైడిపనుకుల, తుమ్మబలంద గ్రామస్థులు ఉన్నారు.

## మాతృత్వ వందన యోజనకు దరఖాస్తులు ఆహ్వానం

రోలుగుంట : ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద లబ్ధి పొందటానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని వైద్యాధికారి బాపిరాజు తెలిపారు. 2017 జనవరి 1 తర్వాత గర్భందాల్చిన వారు. బిడ్డను ప్రసవించిన వారు అర్హులని తెలిపారు. మొదటిసారి గర్భందాల్చినట్టు నమోదు చేయించుకుంటే రూ.1000, ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుంటే రూ.2వేలు, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించుకుంటే జేఎస్ఐ పథకం కింద రూ.1000, బిడ్డకు మొదటి విడత టీకా వేయిస్తే రూ.2వేలు వెరసి రూ.6వేలు అందుతాయన్నారు. ఆ సొమ్మును సంబంధిత మహిళ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు.

## 22న పాఠశాలలకు హాజరు కావాలి

కొయ్యూరు : సంక్రాంతి సెలవుల అనంతరం ఆశ్రమ పాఠశాల విద్యార్థులంతా 22న పాఠశాలలకు తప్పనిసరిగా హాజరు కావాలని ఏటిడబ్ల్యూఒ ఎన్.శ్రీనివాస్ కోరారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అలా వచ్చిన వారికి ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. సెలవులకు ముందే తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. వారంతా తమ పిల్లలను 22న పాఠశాలలకు పంపిస్తామని చెప్పారని ఆయన తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి

చిత్తూరు : ప్రైవేటు పాఠశాలలను నియంత్రించి.. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు గోవిందయ్య డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలలను నియంత్రించాలని, విద్యా వ్యాపారాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి వ్యతిరేకంగా ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ అధ్వర్యంలో జిల్లా సచివాలయం వద్ద నిరసన, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యను నియంత్రించాల్సిన ప్రభుత్వం.. కార్పోరేట్ సంస్థలకు మరింత లబ్ధి చేకూర్చేలా పోషిత స్వతంత్ర పాఠశాలల బిల్లు-2017ను తీసుకురావడం దారుణమన్నారు.

# 5వేల సిబ్బంది.. 7గంటల పాటు శ్రమించి

## బెంగళూరు చెరువులో ఆరిన మంటలు



దిల్లీ: బెంగళూరు నగరంలోని బెళ్లందూరు చెరువులో చెలరేగిన మంటలు ఎట్టకేలకు అదుపులోకి వచ్చాయి. దాదాపు 5వేల మంది ఆర్మీ, అగ్నిమాపక సిబ్బంది దాదాపు ఏడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని ఆర్మీ ట్విటర్ ద్వారా వెల్లడించింది. శుక్రవారం మధ్యాహ్నం బెళ్లందూరు చెరువులో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వాళ్లు వచ్చి చర్యలు చేపట్టినా మంటలు రాత్రి వరకూ అదుపులోకి రాలేదు. దీంతో అగ్నిమాపకదళం, పాలికె సిబ్బందితో పాటు మేజర్ జనరల్ ఎన్.ఎన్.రాజపురోహిత్ నేతృత్వంలో సుమారు ఐదు వేల మంది రక్షణశాఖ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు.

మంటలు జనావాసాల వైపు వెళ్లకుండా దాదాపు ఏడు గంటల పాటు శ్రమించి అదుపులోకి తీసుకొచ్చారు. వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువులో మంటలు చెలరేగడం ఇది ఐదో సారి. 2015 నుంచి ఈ చెరువులో మంటలు చెలరేగుతూ వార్తల్లో నిలుస్తూ వస్తోంది. చెరువులో పేరుకుపోయిన వ్యర్థాల కారణంగా గతేడాది పెద్ద ఎత్తున నురగ రహదారి మీదకు, ఇళ్లలోకి వచ్చింది. చెరువులో కాలుష్య నియంత్రణకు కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న కర్మాగారాల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలన్నీ ఈ చెరువులో కలవడం వల్ల కాలుష్యం అధికమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ చెరువు పరిస్థితి పట్ల గతంలో జాతీయ హరిత ట్రిబ్యునల్ కూడా కర్ణాటక ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

# 22 నుంచి సీఎం దావోస్ పర్యటన: పరకాల



అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన అజెండాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 22వ తేది నుంచి దావోస్‌లో పర్యటిస్తారు. ఈ పర్యనటకు సంబంధించిన వివరాలు ముఖ్యమంత్రి మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్ వివరించారు. ఈ సారి 25 ముఖ్యమైన ద్వైపాక్షిక సమావేశాలు. 5 ముఖ్యమైన సమావేశాలు సీఈవో రౌండ్ టేబుల్ మీటింగ్స్, గ్లోబల్ సీఈవోలతో ముఖాముఖి చర్చల్లో ప్రధాన వక్తగా కొన్ని సెషన్స్‌లో చంద్రబాబు ప్రసంగాలు ఉంటాయని పరకాల వెల్లడించారు. మొత్తం 3 అవగాహన ఒప్పందాలు జరగనున్నాయని తెలిపారు. ఫ్రాన్ హోఫర్-ఏపీఈడీబీ మధ్య ఒక అవగాహన ఒప్పందం, హిటాచీతో మరో ఎంవోయూ, జ్యూరిచ్‌తో సిస్టర్ సిటీ ఒప్పందాలు ముఖ్యమంత్రి సమక్షంలో జరుగుతాయన్నారు.

ట్రాన్స్ ఫార్మింగ్ అగ్రికల్చర్, న్యూ అగ్రికల్చర్, టెక్నాలజీస్ ఆఫ్ టుమారో అనే అంశాలపై జరిగే సెషన్స్‌లో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. వ్యవసాయం-భవిష్యత్, ఆహార భద్రత, గ్లోబల్ ఫండ్, ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మాన్యుఫాక్చరింగ్ తదితర అంశాలపై ఈసారి ప్రధానంగా దృష్టి పెట్టనున్నారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేష్, యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్, వ్యవసాయ సలహాదారుడు విజయ్ కుమార్, ఈడీబీ సీఈఓ కృష్ణ కిషోర్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఆరోఖ్యరాజ్ తదితరులు పాల్గొంటారు.

**మొదటి పేజీ తరువాయి**

## టీచర్లా.. పారిశ్రామికవేత్తలా!?

సభను అపహాస్యం పాలుచేశారన్నారు. అంతర్జాతీయ మహిళా పారిశ్రామికవేత్తల ముగింపు సభకు హాజరౌతానన్న ఒక బాధ్యతగల నగర మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ సభకు హాజరు కాకపోవడంతో మహిళలపట్ల టీడీపీ ప్రభుత్వానికున్న శ్రద్ధ ఏంటో తెలుస్తోందని ఆయన అన్నారు. అంతర్జాతీయ సదస్సులపేరుతో చంద్రబాబు నాయుడు ప్రజా ధనాన్ని ఒక ఈవెంట్ మేనేజర్‌లా ఖర్చు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటి వరకు టీడీపీ పాలనలో జరిగిన అంతర్జాతీయ సదస్సులలో ఎన్ని ఎంఓయూలు జరుపుకున్నారో ఆయా కంపెనీలన్నీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయా? చంద్రబాబు తన గొప్పలు చెప్పుకునేందుకే అంతర్జాతీయ సదస్సులు ఏర్పాటు చేస్తున్నారని, ఈ సదస్సుల వల్ల రాష్ట్రంలో సాధించిన పురోగతి ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేదా అని సూటిగా ప్రశ్నించారు. గతంలో జరిగిన అంతర్జాతీయ అగ్రో టెక్ సదస్సుకు ప్రపంచ ధనవంతులలో ఒకరైన మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌ను విశాఖ నగరానికి తీసుకువచ్చి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేశారని, ఆ అగ్రోటెక్‌లో కూడా నకిలీ రైతులను తీసుకువచ్చి శాస్త్రీయ రైతులుగా చిత్రీకరించారని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచ పటంలోనే నెం.1 చేస్తానని, ఏ దేశానికి వెళ్లినా ఆ దేశ రాజధానిలా తయారు చేస్తానని కలలు గంటున్న చంద్రబాబు రాష్ట్రంలో అరాచకాలు, దోపిడీలు, భూకుంభకోణాలు, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, మహిళలపై దాడులతో ఏపీని ప్రథమ స్థానంలో నిలబెట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఈ కార్యక్రమంలో నగర వైకాపా మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి మాట్లాడుతూ మహిళా పక్షపాతిగా గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నాలుగేళ్లలో ఎంతమంది మహిళలకు ప్రోత్సాహకాలు అందిస్తూ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారో బహిరంగంగా తెలియజేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని, ఎంతోమంది బడుగు, బలహీన వర్గాల, చేతివృత్తుల మహిళలకు ప్రభుత్వ పథకాలు అందక, బ్యాంకు రుణాలు అందక, నిస్సహాయులుగా ఉండిపోతున్నారని ఆమె అన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలపై దాడులు అధికమయ్యాయని, రాజన్న రాజ్యంలో మహిళలకు ఎంతో గౌరవం ఉండేదని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి, బీసీ అధ్యయన కమిటీ ఆహ్వానితుడు పక్కి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పాలసీ విధానం అవినీతిమయం

లోకేష్ చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అవినీతి, రౌడీయిజం వల్లే రాష్ట్రంలో ఇసుక ధరలు పెరిగాయని వ్యాఖ్యానించారు.

## నా వ్యాఖ్యల్ని వక్రీకరించడం తగదు

ప్రారంభమైన ఈ సమావేశంలో క్లౌడ్‌హబ్ విధానాన్ని ఆమోదించడంతో పాటు జన్మభూమిపై విస్తృత సమీక్ష తర్వాత భూ కేటాయింపులపైనా చర్చించనున్నారు. జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదులు, వినతులను మంత్రులు విశ్లేషించనున్నారు. పంచాయతీ సమగ్ర నీటి నిర్వహణ విధివిధానాలను ఖరారు చేయనున్నారు. కార్పొరేషన్లు రుణం పొందేందుకు పచ్చజెండా ఊపే అవకాశం ఉంది. అలాగే మూడో దశ రుణమాఫీ అమలుపైనా చర్చించనున్నారు.

### *మంత్రి నారా లోకేష్‌కు డాక్టర్ కలామ్ ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్ అవార్డ్ 2018*




ఢిల్లీలోని విగ్యాన్ భవన్‌లో జరిగిన డాక్టర్. ఎపిజే అబ్దుల్ కలామ్ సమ్మిట్ ఆన్ ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్ 2018 కార్యక్రమంలో అవార్డ్ అందుకున్న మంత్రి నారా లోకేష్. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో టెక్నాలజీ అనుసంధానంతో గ్రామాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు,అధునాతన సాంకేతికతతో పంచాయతీ రాజ్ శాఖకు రూపొందించిన డ్యాష్ బోర్డ్ కు గాను మంత్రి నారా లోకేష్ కు డాక్టర్. కలామ్ ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్ అవార్డ్ 2018 వరించింది.

## కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతం

చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి పంప్‌హౌజ్‌ను గవర్నర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పిల్లర్ల పనితీరును ఆయన పరిశీలించారు. మేడిగడ్డ ఆనకట్టను నరసింహన్ విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన ప్రాజెక్టు పనులను గవర్నర్‌కు నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. మూడు షిఫ్టుల్లో సిబ్బంది పని చేస్తున్నారని గవర్నర్‌కు మంత్రి వివరించారు. అన్నారం బ్యారేజీ పనులను పరిశీలించిన గవర్నర్ నరసింహన్.. అక్కడ నీటి లభ్యత గురించి మంత్రి హరీష్‌రావును గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. శనివారం ఉదయం కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులు.. ముక్తీశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గవర్నర్‌కు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత అక్కడే గవర్నర్ అల్పాహారం చేశారు. గవర్నర్ వెంట ఆయన సతీమణి, స్పీకర్ మధుసూదనాచారి, స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు వడ్డీతో సహా చెల్లించాలి

అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ దృష్టికి తెచ్చారన్నారు. బాధితులు, ప్రతినిధుల మనోభావాలను కూడా తెలుసుకున్నాం. దేశవ్యాప్తంగా 35 లక్షల కుటుంబాలు అగ్రిగోల్డ్ బాధితులుగా ఉన్నారు. రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు అసెంబ్లీ సమావేశాలకు ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. వైఎస్ జగన్ కూడా బాధితులకు అండగా నిలిచారు. ఇప్పటికే 170మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.5 లక్షల మేరకు నష్టపరిహారం చెల్లించాలి. అలాగే బాధితులకు వడ్డీతో సహా చెల్లించాలి. జీవో ఇచ్చి ఏడు నెలలు గడుస్తున్నా కేవలం రెండు కుటుంబాలకే పరిహారం ఇవ్వడం బాధాకరం. మిగిలిన కుటుంబాల గోడు ప్రభుత్వానికి పట్టదా?. చెల్లింపుల కన్నా అగ్రిగోల్డ్ ఆస్తులు ఎక్కువ అని సీఐడీ ప్రకటించింది. చెల్లింపులు రూ.7వేల కోట్లు ఉంటే, ఆస్తులు 35వేల కోట్లు అని సీఐడీ ప్రకటించింది. ప్రభుత్వం ఆస్తులను గ్యారెంటీగా తీసుకుని ముందస్తు చెల్లింపులు చేయాలి. కోర్టులు కూడా అగ్రిగోల్డ్ వ్యవహారంలో ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టింది.

ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులకు అగ్రిగోల్డ్ ఆస్తులపై కన్ను ఉండటం వల్లే ఆస్తుల వేలం ప్రక్రియ వేగంగా జరగడం లేదు. రాష్ట్రంలోని 20 లక్షలమందికి న్యాయం జరగాలి. ప్రతి జిల్లాకు వైఎస్ఆర్ సీపీ ప్రతినిధి బృందం వెళుతుంది. అందరినీ కలుస్తాం. ధైర్యం చెబుతాం. ప్రభుత్వం మెడలు వంచి న్యాయం చేసే వరకూ పోరాడతాం. చనిపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు పోస్ట్‌మార్టం నివేదిక కావాలని వేధిస్తున్నారు. డబ్బు కోసం ఎవరైనా తమ వారి చావును తప్పుగా చెబుతారా? ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించాలి. అగ్రిగోల్డ్ ఆస్తులను పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకోవాలి. ఈ ప్రభుత్వం ఆ పని చేయకపోతే వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి రాగానే, సమస్యను పరిష్కరిస్తుంది.

న్యాయస్థానం పరిధిలో జరుగుతున్న ఆస్తుల వేలంతో పాటు దర్యాప్తును కూడా కోర్టు పరిధిలోకి తేవాలి. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయ సహాయాన్ని కూడా అందిస్తాం. అవసరం అయితే కోర్టులో మేము కూడా ఇంప్లీడ్ అవుతాం. అగ్రిగోల్డ్ బాధితుల కోసం పనిచేసే అన్ని సంఘాలతో కలిసి పోరాడతాం. అని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సమన్వయకర్త లేళ్ల అప్పిరెడ్డి, సభ్యులు కె.పార్థసారథి, ఆదిమూలపు సురేష్, అనిల్ కుమార్ యాదవ్, కొట్టముడి సురేష్ బాబు, గౌరు వెంకటరెడ్డి, కురసాల కన్నబాబు, టీజేఆర్ సుధాకర్ బాబు, ముదునూరు ప్రసాదరాజు, మజ్జి శ్రీనివాసరావు, ప్రత్యేక ఆహ్వానితులుగా బొత్స సత్యనారాయణ, వెన్నపూస వేణుగోపాలరెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ పత్రాల ముద్రణ ముందు జరిగే హల్వా వేడుక ప్రారంభం

పత్రాలను ముద్రించే దానికి ముందు హల్వా వేడుక చేయడం ఆనవాయితీ వస్తున్న విషయం తెలిసిందే. ఈ వేడుక అనంతరం అధికారులు, సిబ్బంది అంతా బడ్జెట్ పత్రాల ముద్రణలో బిజీబిజీగా ఉంటారు. అప్పటి వరకు అధికారులెవరూ ఇళ్లకు వెళ్లడం ఉండదు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడే సదుపాయం ఉండదు. అత్యంత సీనియర్ అధికారులు మాత్రమే ఇళ్లకు వెళ్లే అవకాశాన్ని కల్పిస్తారు.

దాదాపు ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన దాదాపు 100 మంది అధికారులు ఈ హల్వా వేడుకలో పాల్గొన్నారు. ఓ పెద్ద కడాయిలో హల్వాను వండి.. ఉద్యోగులందరికీ పంచి పెట్టారు. ఆర్థిక శాఖ సెక్రటరీ అశోక్ లవస, రెవెన్యూ సెక్రటరీ హస్‌ముఖ్ అధియా, చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ అరవింద్ సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు అధికారులు ఈ వేడుకలో పాల్గొన్నారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఫిబ్రవరి 1న బడ్జెట్ పత్రాలు లోక్‌సభకు తీసుకురావడం జరుగుతోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే.